WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టె ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 229 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 15 ఆగస్టు 2025 | వెల : 2-00



## 65 లక్షల మంది పేర్లు వెల్లడించండి

- ఓటర్ల జాబితా నుంచి ఎందుకు తొలగించారు?.. కారణాలు చెప్పండి
- బిహార్‌లో జాబితా నుంచి తొలగించిన ఓటర్ల విషయంలో ఈసీకి సుప్రీం ఆదేశం
- 19వ తేదీలోగా ఈసీ వెబ్‌సైట్లలో ప్రచురించాలి
- బ్లాక్‌డెవలప్‌మెంట్/పంచాయతీ ఆఫీసుల్లోనూ నోటీసుబోర్డుపై ఆ జాబితాను అతికించాలి
- మళ్లీ దరఖాస్తు చేసుకునేవారు సమర్పించే పత్రాల్లో ఒకటిగా ఆధార్‌నూ పరిగణించాలి

## జగన్ కోటపై టీడీపీ జెండా



- సొంత జిల్లాలో దిమ్మతిరిగే తీర్పు
- రెండు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ చిత్తు
- పులివెందులలో వైసీపీ డిపాజిట్ గల్లంతు
- టీడీపీ అభ్యర్థి లతారెడ్డికి 6,033 ఓట్ల భారీ ఆధిక్యత
- ఒంటిమిట్టలో వైసీపీ కుదేల్
- దేశం అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి

**స్వర్ణసాగరం కడప**

జడ్పీటీసీ ఉప ఎన్నికలు జరిగిన పులివెందుల, ఒంటిమిట్టలో వైసీపీకి ఓటరు దిమ్మతిరిగే తీర్పునిచ్చాడు. జగన్ అడ్డా పులివెందులలో వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదు. ఒంటిమిట్టలో ఘోర ఓటమిని ఆ పార్టీ మూటగట్టుకుంది. ఈ రెండు చోట్లా తెలుగుదేశం జెండా రెపరెపలాడింది. సొంత జిల్లాలోనే వైఎస్ జగన్‌కు ఈ ఫలితాలు - మిగతా 5లో

## ఆదాయ వృద్ధిపై మరింత దృష్టి పెట్టండి

- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- భూముల విలువ పెంచుకుంటూ పోవడం సరికాదని సూచన
- మద్యం రాబడికన్నా.. ప్రజల ఆరోగ్యం ముఖ్యమన్న సీఎం



**స్వర్ణసాగరం అమరావతి**

రాష్ట్రంలో భూముల విలువలు పెంచుకుంటూ పోవడం సరికాదని.. మార్కెట్ విలువలు, ఆస్తుల సమాచారం కోసం డేటా ఎనలిటిక్స్ వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మద్యం ఆదాయం కన్నా.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని స్పష్టం చేశారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన ఆదాయార్జన శాఖల

## దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు



- పాక్‌కు భారత్ హెచ్చరిక
- "భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ నేతలు తరచూ పూర్తి నిర్లక్ష్యపూరిత, యుద్ధోన్మాద, విద్వేషపూరిత వ్యాఖ్యానాలు చేస్తున్నారు
- పాకిస్తాన్ తన గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత వ్యతిరేక వాణిని తరచూ



## ఓటు చౌర్యంపై.. బిహార్ నుంచి రాహుల్ సమరం

- 17 నుంచి ఓటర్ అధికార్ యాత్ర
- సెప్టెంబరు 1న పట్నా గాంధీ మైదానంలో ముగింపు
- 'ఓటు చౌర్యం' అనే నీచ పదాన్ని వాడొద్దు: ఈసీఐ
- నైరాశ్యంలో రాహుల్ గాంధీ: రవిశంకర్ ప్రసాద్



## ఉగ్రవాదంపై మానవత్వ పోరాటం

- ఆపరేషన్ సిందూర్ ఆ విధంగానే చరిత్రలో నిలిచిపోతుంది
- స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ముర్ము
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



## కృష్ణమ్మ దూకుడు

- వరద ఉధృతికి ప్రకాశం బ్యారేజీ వద్ద పరవళ్లు
- 5.59 లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి..
- రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- శ్రీశైలం, సాగర్, పులిచింతలలోకి కొనసాగుతున్న వరద

**స్వర్ణసాగరం అమరావతి**

ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి వస్తున్న వరదకు మూసీ, మున్నేరు, కట్టలేరు, బుడమేరు, కొండవీటివాగు ప్రవాహం తోడవడంతో కృష్ణా నదిలో వరద ఉధృతి మరింత పెరిగింది. గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రకాశం బ్యారేజీలోకి 5,59,185 క్యూసెక్కుల ప్రవాహం చేరుతోంది. అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీ 70 గేట్లు ఎత్తి 5,59,185 క్యూసెక్కులను సముద్రంలోకి వదులుతున్నారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో ఎగువన వర్షాలు కురుస్తుండటంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద కొనసాగుతోంది. ఆ రెండు జలాశయాలు నిండుకుండల్లా మారడంతో వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు వదిలేస్తున్నారు. ఉప నది భీమాపై మహారాష్ట్రలోని ఉజ్జయిని డ్యామ్ కూడా నిండింది. దాంతో కృష్ణా, భీమా వరద జూరాల మీదుగా శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతోంది. ప్రధాన ఉప నది తుంగభద్ర డ్యాం కూడా నిండిపోయి సుంకేశుల బ్యారేజీ మీదుగా శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద చేరుతోంది. దీంతో గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,72,234 క్యూసెక్కులు చేరుతుండగా.. నాలుగు గేట్లను పది అడుగుల మేర ఎత్తి 1,06,608 క్యూసెక్కులు, కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 65,982 క్యూసెక్కులు.. వెరసి 1,72,590 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్‌లోకి 1,72,774 క్యూసెక్కులు చేరుతుండగా.. స్పిల్‌వే

## కన్నీటి వరద



- 220 మంది గల్లంతు
- కశ్మీర్‌లోని కిష్త్వాడ్‌లో గంటపాటు క్లౌడ్ బరస్ట్
- చోసితీ గ్రామాన్ని ముంచెత్తిన భారీ వరద
- విరిగిపడిన కొండచరియలు.. ధ్వంసమైన ఇళ్లు, దుకాణాలు
- బాధితుల్లో మచైల్ మాత భక్తులు, ప్రజలు
- 167 మందిని రక్షించిన సహాయక బృందాలు

**స్వర్ణసాగరం జమ్మూ**

జమ్మూకశ్మీర్‌లోని కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాలు బీభత్సం సృష్టించాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా గురువారం చోసితీ గ్రామాన్ని భారీ వరద ముంచెత్తింది. ఈ ఘటనలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ జవాన్లు సహా ఏకంగా 46 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 220 మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. చాలా ఇళ్లు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. వారిలో 38 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే దారిలో వాహనాలపై ప్రయాణించగలిగే చిట్టచివరి గ్రామం చోసితీ. జిల్లా కేంద్రానికి - మిగతా 2లో

# జల వనరులను సమర్థవంతంగా నిర్వహించాలి

- భూగర్భ జలాల పెంపులోనూ సమష్టి కృషి అవసరం
- పంట కుంటల పైనా అవగాహన పెంచి ప్రోత్సహించండి
- అగ్రీ టెక్ విధానాలతో లాభసాటిగా పంటల సాగు
- సాగునీటి సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లతో కలెక్టర్ లక్ష్మీశ



విజయవాడ,

జల వనరుల సమర్థ నిర్వహణలో సాగునీటి వినియోగదారుల సంఘాల సహకారం కీలకమని.. భూగర్భ జలాల పెంపులోనూ సమష్టి భాగస్వామ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. సాగునీటి సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యులతో అన్నారు. గురువారం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా అన్ని జిల్లాల కలెక్టర్లు, సాగునీటి వినియోగదారుల సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ లక్ష్మీశ.. సాగునీటి సంఘాల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి హాజరయ్యారు. నీటి భద్రత, జల వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, నీటి నిర్వహణ సామర్థ్యం, పంటల నిర్వహణ తదితరాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కరవు పరిస్థితులు అనేవి ఎదురుకాకుండా వాన నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సాగునీటి సంఘాల సహకారంతో జిల్లాలో నీటి వనరుల సమర్థ నిర్వహణలో మంచి ఫలితాలు సాధిద్దామని.. భూగర్భ జలాల పెంపులోనూ జిల్లాను ముందు వరుసలో నిలుపుదామని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకృత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటకు కావాల్సిన నీటికి ఇబ్బంది లేకుండా ఉండటంతో పాటు నేల కోతకు గురికాకుండా, పోషకాల క్రమక్షయం జరక్కుండా అడ్డుకునేందుకు, భూగర్భ జలాలు పెంచేందుకు ఉపయోగపడతాయన్నారు. తక్కువ నీటి వినియోగంతో, అగ్రీ టెక్ విధానాల సహాయంతో సాగును లాభసాటిగా చేసుకోవాలన్నారు. ఇష్టమొచ్చినట్లు రసాయన ఎరువులు వినియోగిస్తే నేలసారంతో పాటు మన ఆరోగ్యానికీ హాని జరుగుతుందని, అందువల్ల ప్రకృతి సాగు విధానాలను అనుసరించాలన్నారు. డ్రోన్ల సహాయంతో నానో యూరియా వంటి వాటి స్ప్రేయింగ్ వల్ల బహుళ ప్రయోజనాలుంటాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అవసరం మేరకు పూర్తిస్థాయిలో లస్కర్ల నియామకాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణానది యాజమాన్య బోర్డ్ ను అమరావతిలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, బోర్డును త్వరితగతిన ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. సాగునీటి సంఘాల అధ్యక్షులను గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాలకు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులను మండల పరిషత్ సమావేశాలకు, ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించేలా చర్యలు తీసుకోవాలని విజప్తి చేశారు. సమావేశంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, మున్నేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ, వైస్ ఛైర్మన్ సీహెచ్ మౌళీశ్వరరావు, వివిధ సాగునీటి సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



విజయవాడ,

నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కె. చైతన్యలు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. రాజకుమారి, డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ కె.వి.జి. లలిత, ప్రోటోకాల్ డైరెక్టర్ టి. మోహన్‌రావులు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఏఎస్‌పి కాకినాడ పి దేవరాజ్ మనీష్ పరేడ్ కమాండర్‌గా, ఏపీఎస్‌పీ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్–ఇన్–కమాండ్‌గా, పరేడ్ అడ్జుటెంట్‌గాఏపీఎస్‌పీ శ్రీకాకుళం 1వ బెటాలియన్ జి.రఘు వ్యవహరించనున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతులో ఏపీఎస్‌పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్‌పీ 5వ బెటాలియన్ (విజయనగరం), తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఏపీఎస్‌పీ 3వ బెటాలియన్ (కాకినాడ), ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌సిసి బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భకరాపేట, అనంతపురం, విశాఖపట్నం, ఏపీఎస్‌పీ బెటాలియన్‌తో పాటు ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో పాల్గొంటాయని, మంగళగిరి ఏపీఎస్‌పీ బెటాలియన్స్ పైప్‌బ్యాండ్, ప్రదర్శించనున్నాయని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్, గుప్తా, ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్, ప్రిన్సిపల్ సెక్రటరీ జి.ఏ.డి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ డిజిపి ఎన్ మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, అలంకృత శకటాలు పెరేడ్ లో పాల్గొంటాయన్నారు. రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకానున్నారన్నారు. ప్లానింగ్, సిఆర్‌డిఏ, పరిశ్రమలు, పౌరసరఫరాలు, ఆర్‌టిజిఎస్, పంచాయతీరాజ్, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్, అటవీ, రవాణా, ఏపి మ్యారెన్‌టైం బోర్డు, వైద్య కుటుంబ సంక్షేమ, విద్య, వ్యవసాయ, సెర్ప్, మహిళా శిశు సంక్షేమం, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్, పట్టు పరిశ్రమ, టూరిజం, మెప్మా, ఎనర్జీ తదితర శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొంటాయని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## ఆముదార్లంకను సందర్శించిన డీఎస్పీ

చల్లపల్లి,



మండల పరిధిలోని వరద ప్రభావిత గ్రామం ఆముదార్లంకను అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ గురువారం సాయంత్రం సందర్శించారు. గ్రామంలోని పల్లపు ప్రాంతంలో ప్రజలను కలిసి వరద పరిస్థితి వివరించారు. విధుల్లో ఉన్న రెవిన్యూ, పోలీస్, గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వరద మరింతగా పెరిగితే ప్రభుత్వ ఆదేశాల మేరకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. గ్రామస్థులు అధికారులకు సహకరించాలని కోరారు.

## చిట్టినేని హనుమంతరావుకు ఘన నివాళి

ఆగిరిపల్లి



మండల పరిధిలోని ఈదులగూడెం గ్రామానికి చెందిన తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు చిట్టినేని శివరామకృష్ణ, గ్రామ సర్పంచ్ శేషగిరిరావుల తండ్రి చిట్టినేని హనుమంతరావు సంస్మరణ కార్యక్రమం గురువారం జరిగిందిజ్ ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హజరై హనుమంతరావుకు నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, టీడీపీ రూరల్ మండల ప్రెసిడెంట్ యలమందల శ్రీనివాసరావు, శోభనాపురం పిఏసిఎస్ ఛైర్మన్ నలజాల హరిబాబు, తోటపల్లి సర్పంచ్ అరేపల్లి శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

విజయవాడ,



ఎమ్మెల్యే సుజనా చౌదరి సుజనా ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు చేయూతనిస్తున్నారని టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చుక్కా నరేష్ అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో, సుజనా ఫౌండేషన్ ద్వారా 46వ డివిజన్ ఎస్డీఏ చర్చ్ కొండ ప్రాంత ప్రజలకు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బియ్యం అందించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు 46వ డివిజన్ ఎస్డీఏ చర్చి వీధిలోని కొండ ప్రాంతంలో పిచ్చింగ్ జారి స్థానిక నివాసాల మీద పడ్డాయి. వర్షాలు పడటంతో రోజువారి పనులను చేసుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి బియ్యం అందజేయాలని ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చుక్క నరేష్, సుజనా మిత్రా కోఆర్డినేటర్ సప్పా శ్రీనివాస్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. సుజనా ఫౌండేషన్ ద్వారా ప్రత్తిపాటి శ్రీధర్.. ఆరు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున 150 కేజీల బియ్యం అందించారు. అడిగిన వెంటనే సాయం అందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి స్థానిక కొండ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు మల్లేపు విజయలక్ష్మి,షేక్ సుభాని, షేక్ కరీముల్లా, బాదర్ల శివ, అవ్వారు బుల్లబ్బాయి, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు కొల్లి దుర్గారావు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ దూకుడు

-మొదటిపేజీ తరువాయి

2,36,958 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. దీనికి మూసీ వరద తోడవుతుండటంతో పులిచింతల ప్రాజెక్టులోకి 2,73,900 క్యూసెక్కుల వరద చేరుతోంది. స్పిల్ వే గేట్ల ద్వారా 1,84,692 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ కృష్ణాలో వర్షాలు తగ్గిన నేపథ్యంలో శుక్రవారం ప్రకాశం బ్యారేజీ వద్ద వరద తగ్గుముఖం పడుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

## జగన్ కోటపై టీడీపీ జెండా

-మొదటిపేజీ తరువాయి

షాక్ ఇచ్చాయి. గురువారం జరిగిన బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో తొలినుంచీ టీడీపీ దూసుకెళ్లింది. ప్రతి రౌండ్‌లో దూకుడు ప్రదర్శించింది. ఎమ్మెల్యే జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలో వైసీపీని చిత్తు చేసింది. వైసీపీ అభ్యర్థి తుమ్మల హేమంత్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,033 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ జడ్పీటీసీ పరిధిలో మొత్తం 10,601 ఓట్లు ఉండగా, 7,794 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో లతారెడ్డికి 6,716 ఓట్లు పోల్ అయ్యాయి. వైసీపీ అభ్యర్థి తుమ్మల హేమంత్‌రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి. 145 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. నోటాకు 11 ఓట్లు పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థులు మొయిళ్ల శివకల్యాణ్‌రెడ్డికి 101, సురేశ్‌కుమార్‌రెడ్డికి 4, తుమ్మలూరు అనిల్‌కుమార్‌రెడ్డికి 1, భూమిరెడ్డి రవీంద్రరెడ్డికి 14, గజేంద్రనాథరెడ్డికి 79, భరత్‌రెడ్డికి 35, వెంగల్‌రెడ్డికి 3, సునీల్‌యాదవ్‌కు 2 ఓట్లు వచ్చాయి. శివారెడ్డి అనే అభ్యర్థికి ఒక్క ఓటుకూడా రాలేదు.

**ఒంటిమిట్టలో అదే దూకుడు**

ఒంటిమిట్టలో టీడీపీ విజయ దుందుభి మోగించింది. టీడీపీ అభ్యర్థి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి... వైసీపీ అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిపై 6,267 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇక్కడ మొత్తం 20,467 ఓట్లకు గాను 19,836 ఓట్లు చెల్లాయి. 602 ఓట్లు చెల్లలేదు. 29 ఓట్లు నోటాకు పడ్డాయి. పోల్ అయిన ఓట్లలో టీడీపీకి 12,780 రాగా వైసీపీకి 6,513 వచ్చాయి. ఇండిపెండెంట్ అభ్యర్థులు చంద్రకాంత్‌కు 23, వెంకటరమణకు 18, మల్లికార్జునరెడ్డికి 2, శివారెడ్డికి 148, సుధాకర్‌కు 16, మధుమూర్తికి 179, ఈశ్వరయ్యకు 2, వెంకటేశ్‌కు తొమ్మిది ఓట్లు పోల్ అయ్యాయి. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలను టీడీపీ గెలుచుకోవడంతో ఆ పార్టీలో మంచి జోష్ నెలకొంది. కడప, పులివెందుల, ఒంటిమిట్ట, రాజంపేటలలో సంబరాలు చేసుకున్నారు.

## ఆదాయ వృద్ధిపై మరింత దృష్టి పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్ర ఆదాయార్జనలో మరింత శ్రద్ధ వహించాలి. కేంద్ర నిధులు, పన్నుల వాటాపై దృష్టి సారించాలి. ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంతో పక్కాగా పర్యవేక్షించాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కిందటి ఏడాది కన్నా 8% అధిక వృద్ధి ఉంటుందని చెబుతున్నారు. సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు మరింత కృషిచేయాలి' అని ఆదేశించారు. రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాలకు పెట్రోలు, డీజిల్‌లను ఇక్కడే కొనుగోలు చేసేలా చూడాలి. ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్టు సంస్థలు పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయడం వల్ల రాష్ట్రం ఆదాయాన్ని కోల్పోతోంది. దీన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలి' అని సూచించారు.

**ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టాలి**

'పన్ను ఎగవేతలను గుర్తించేందుకు, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఏఐ వినియోగించాలి. భూముల వివరాలను, వాటి సరిహద్దులను జీఐఎస్‌తో మ్యాపింగ్ చేయాలి. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా ఉండేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను వాడాలి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగేలా.. ప్రస్తుతం ఇస్తున్న రాయితీలను కొనసాగించాలి. పాత వాహనాలను తుక్కుగా మార్చే విధానాన్ని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలి. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి, డేటా అనలటిక్స్‌తో ఆదాయాన్ని పర్యవేక్షించాలి' అని సీఎం దిశానిర్దేశం చేశారు. 'ఆర్టీజీఎస్ వివరాలతో మున్సిపల్ కార్పొరేషన్లలో ఆటో మ్యుటేషన్ చేయాలి. మున్సిపల్ రికార్డుల్లో తప్పులను సవరించి జియో ట్యాగింగ్ చేయాలి. ఆధార్, మొబైల్, విద్యుత్తు డేటాను అనుసంధానించి పన్నుల వసూళ్ల ప్రక్రియను పటిష్ఠంగా నిర్వహించాలి. అటవీ శాఖ వద్ద ఉన్న ఎర్రచందనంతో రూ.1,500 కోట్ల ఆదాయం వచ్చే ఆస్కారం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి సారించాలి. వెదురు ఉత్పత్తి ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలు చూడాలి' అని ఆదేశించారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తవుతుందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు పీయూష్‌కుమార్, ముకేశ్ కుమార్ మీనా, జయలక్ష్మి, ఎ.బాబు, రోనాల్డ్ రోస్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం స్త్రీ శక్తిని ఈ నెల 15న శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రారంభించనున్న దృష్ట్యా ఇందుకు సంబంధించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జిల్లా అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ సిటీ టెర్మినల్‌లో స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించనున్నారని, కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసమండలి సభ్యులు, శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులు, రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికి వారికి కేటాయించిన సీట్లలో ఆసీనులయ్యేలా సమన్వయ అధికారులు పర్యవేక్షించాలన్నారు. పెద్దఎత్తున మహిళలు కార్యక్రమంలో పాల్గొననున్న దృష్ట్యా వారికి అవసరమైన సీటింగ్ ఏర్పాట్లతో పాటు తాగునీరు సౌకర్యం కల్పించాలని.. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యంత ప్రతిష్టాత్మక స్త్రీ శక్తి కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతానికి జిల్లా అధికారులు.. రాష్ట్ర రవాణా శాఖ.. ఇతర ఉన్నతాధికారుల సూచనల మేరకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏర్పాట్ల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఆర్‌డీవో కావూరి చైతన్య, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# కన్నీటి వరద



-మొదటిపేజీ తరువాయి

90 కిలోమీటర్ల దూరంలో మారుమూల ప్రాంతంలో కొండల మధ్య ఉన్న ఈ గ్రామంపై గురువారం మధ్యాహ్నం 12 గంటలకు క్లౌడ్‌బరస్ట్ విరుచుకుపడింది. సరిగ్గా గంటపాటు భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వరద ముంచెత్తింది. వరద దూసుకొచ్చిన సమయంలో గ్రామంలో 1,200 మంది ఉన్నట్లు తెలిసింది. మచైల్ మాత యాత్ర కోసం అప్పటికే చోసితీ గ్రామానికి చేరుకున్న భక్తులు భయకంపితులయ్యారు. సామూహిక వంటశాల(లంగర్)లో పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు. వంటశాలలోకి వరద నీరు చేరింది. పలు ఇళ్లు, దుకాణాలు, సెక్యూరిటీ ఔట్‌పోస్టు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. వీధులన్నీ బురద, బండరాళ్లతో నిండిపోయాయి. కొన్ని ఇళ్లు పేకమేడల్లా కూలిపోయాయి. వాహనాలు కొట్టుకుపోయాయి. వర్షం, వరద ధాటికి ఇప్పటిదాకా 46 మంది మృతి చెందినట్లు గుర్తించారు.

**మృతదేహాలు ఛిద్రం**

చోసితీలో హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. బురద, రాళ్ల కింద చిక్కుకున్న మృతదేహాలు ముక్కలయ్యాయి. శరీరం లోపలి అవయవాలు బయటకు వచ్చాయి. ఎటుచూసినా రక్తపు మరకలే. మృతదేహాల ఊపిరితిత్తుల్లోకి కూడా బురద చేరింది. పక్కటెముకలు విరిగిపోయాయి. రాళ్ల తాకిడికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గుర్తుపట్టలేని విధంగా మారిపోయాయి. బురదను తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి.

ఇక క్షతగాత్రులు షాక్ నుంచి ఇంకా కోలుకోలేదు. అంతా క్షణాల్లో జరిగిపోయిందని అంటున్నారు. అసలేం జరిగిందో చెప్పలేకపోయారు. గల్లంతైన తమవారి కోసం గ్రామస్తులు, భక్తులు వెతుకున్నారు. వారి రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జమ్మూకశ్మీర్‌లో కిష్తవాడ్‌తోపాటు రాజౌరీ, ఉదంపూర్, పూంచ్, కథువా తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తావి, చినాబ్, ఉజ్, సురాన్ తదితర నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

**సహాయక చర్యలు వేగవంతం చేయాలి: మోదీ**

కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాల్లో 40 మందికిపైగా భక్తులు, ప్రజలు మృతిచెందడం పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికిప్పుడు సమీక్షిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. సహాయక, పునరావాస చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. క్షతగాత్రులకు అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో ఫోన్‌లో మాట్లాడారు. చోసితీ గ్రామంలో సహాయక చర్యలపై ఆరా తీశారు. బాధితులను ఆదుకోవాలని సూచించారు. క్లౌడ్ బరస్ట్ గురించి తెలిసిన వెంటనే కిష్తవాడ్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ వర్మతోపాటు సీనియర్ అధికారులు చోసితీకి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు, సైనికులు, స్వచ్ఛంద సేవకులు రంగంలోకి దిగారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, వరదల నేపథ్యంలో మచైల్ యాత్రను అధికారులు రద్దు చేశారు. ప్రజలు, యాత్రికుల సహాయార్థం కంట్రోల్ రూమ్, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో తొమ్మిది రోజుల క్రితమే క్లౌడ్ బరస్ట్ సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఒకరు మరణించగా, గల్లంతైన 68 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదు.

**విశిష్టమైన యాత్ర**

మచైల్ మాత యాత్ర జూలై 25న ప్రారంభమైంది. సెప్టెంబర్ 5న ముగియనుంది. చోసితీ నుంచి 8.5 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 9,500 అడుగుల ఎత్తులో మచైల్ మాత ఆలయం ఉంది. ఈ గ్రామం నుంచే యాత్ర ప్రారంభమవుతుంది. యాత్రికులు తొలుత ఇక్కడికి వాహనాల్లో చేరుకుంటారు. తర్వాత కాలినడకన దుర్గా మాత ఆలయానికి వెళ్తారు. ప్రతిఏటా జరిగే ఈ యాత్రలో వేలాది మంది పాల్గొంటారు. పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివస్తారు. ఇది చాలా విశిష్టమైన యాత్రగా పేరుగాంచింది. యాత్ర కోసం చోసితీని బేస్‌క్యాంప్‌గా ఉపయోగిస్తుంటారు.

# 65 లక్షల మంది పేర్లు వెల్లడించండి

న్యూఢిల్లీ

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) డ్రైవ్ నిర్వహించి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల పేర్లనూ వెల్లడించాలని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. వారిని ఓటర్ల జాబితా నుంచి ఎందుకు తొలగించారో కారణాలు సైతం స్పష్టం చేయాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీలతో కూడిన ధర్మాసనం నిర్దిష్ట ఆదేశాలు జారీ చేసింది. ఆ వివరాలను.. జిల్లాలవారీగా సంబంధిత జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లతోపాటు, బిహార్ ఎన్నికల ప్రధాన అధికారి వెబ్‌సైట్‌లో కూడా ఆగస్టు 19లోగా ప్రచురించాలని సూచించింది. ఏ ఓటరును ఎందుకు తొలగించారనే విషయాన్ని.. ఓటర్ ఐడీ నంబర్ల సాయంతో తెలుసుకునేలా ఆ డాక్యుమెంట్లు ఉండాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఎవరైనా ఓటర్ల జాబితాలో తమ పేరు మళ్లీ చేర్చాలంటూ దరఖాస్తు సమర్పించేటప్పుడు.. వారు గుర్తింపు పత్రంగా ఆధార్‌కార్డును కూడా సమర్పించవచ్చని పేర్కొంటూ పేపర్లలో, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో బహిరంగ నోటీసులు ఇవ్వాలని సూచించింది. ఓటు హక్కుకు సంబంధించి.. ఆమోదించతగ్గ 11 పత్రాల్లో ఆధార్ కార్డును కూడా చేర్చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

**రాజకీయ పార్టీలకు ఇచ్చాం..**

జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను బూత్‌ల స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్లకు ఇప్పటికే ఇచ్చామని ఈసీ తరఫున వాదనలు వినిపించిన రాకేశ్ ద్వివేది గురువారం కోర్టుకు తెలపగా.. తమ ఓటు ఉందో లేదో తెలుసుకునేందుకు ఓటర్లు రాజకీయ పార్టీల దగ్గరికి ఎందుకు వెళ్లాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. "ఓటర్లు స్థానిక రాజకీయ పార్టీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేనీ యంత్రాంగం మీ వద్ద లేదా? ఇంటర్‌నెట్ ద్వారా మీరు ఈ పని ఎందుకు చేయకూడదు?" అని జస్టిస్ సూర్యకాంత్ ఈసీని ప్రశ్నించారు. దీనికి రాకేశ్ ద్వివేదీ.. ఓటర్ ఐడీ నంబర్‌తో వెతకడం ద్వారా జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిదీ ఓటర్లు తెలుసుకునే వీలుందని జవాబిచ్చారు. దీనికి ధర్మాసనం.. తొలగించినవారి పేర్ల జాబితానే ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించింది. "చనిపోయిన/ఒకచోటు నుంచి మరోచోటుకు వెళ్లిపోయిన/రెండుచోట్ల ఉన్నవారి పేర్లనుఎందుకు పెట్టరు?" అని జస్టిస్ బాగ్చీ అడిగారు. "మీరు ఆ వివరాలను బహిరంగపరిస్తే.. ఈసీ మీద ఉన్న అభిప్రాయాలు మారుతాయి" అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. పారదర్శకత వల్ల ఓటర్లలో విశ్వాసం కలుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో లేనివారి పేర్లు కారణాలతో సహా వెల్లడిస్తే ఓటర్లు పరిష్కార చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని.. కాబట్టి అందరికీ అర్థమయ్యే భాషలో, సామాన్యులకు అనుకూలంగా ఉండే విధంగా.. తొలగించిన వారి పేర్లు వెల్లడించాలని ఆయన స్పష్టం చేశారు. ఉదాహరణకు.. పూనం దేవి అనే మహిళ పేరు తొలగిస్తే.. తన పేరు ఎందుకు తొలగించారో తెలుసుకునేలా ఆ జాబితా ఉండాలని సూచించారు. ఈసీ అప్‌లోడ్ చేసే పత్రాలు 'సెర్చబుల్ ఫార్మాట్'లో.. అంటే, ఓటరు గుర్తింపు కార్డడ నంబరుతో వెతుక్కోగలిగేలా ఉండాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణన్, వృందా గ్రోవర్ కోరగా జస్టిస్ సూర్యకాంత్ అందుకు అంగీకరించారు. అయితే, ఆ విధంగా ఓటర్ల జాబితాను ప్రచురించాల్సిన అవసరం లేదంటూ 2018లో కమల్‌నాథ్‌కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని రాకేశ్ ద్వివేదీ గుర్తుచేయగా.. డాక్యుమెంట్‌ను అలా వెతుక్కోగలిగేలా రూపొందించడం వల్ల ఏ సమస్యా ఉండదని జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు.

**ఇవీ ఆదేశాలు..**

బిహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం జారీ చేసిన ఆరు నిర్దిష్ట ఆదేశాలు..

1)తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రదర్శించాలి. వారిని ఓటరు జాబితాలో ఎందుకు చేర్చలేదో ఆ కారణాన్ని నిర్దిష్టంగా పేర్కొనాలి. ఓటర్ ఐడీకార్డు నంబర్ ద్వారా ఈ సమాచారం తెలుసుకునేలా ఉండాలి.

2) తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను వెబ్‌సైట్‌లో ప్రచురించిన విషయాన్ని.. బిహార్‌లోని ప్రాంతీయ వార్తాపత్రికల ద్వారా ప్రజలకు ప్రజలకు తెలిసేలా చేయాలి. టీవీ, రేడియో చానళ్లలో వెల్లడించాలి. జిల్లా ఎన్నికల అధికారులకు.. అధికారిక సోషల్ మీడియా ఖాతా ఉంటే దాని ద్వారా కూడా ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి.

3) ఆన్‌లైన్‌లోనే కాక ప్రజలకు మాన్యువల్‌గా కూడా అందుబాటులో ఉండేలా.. ఈ 65 లక్షల ఓటర్ల జాబితాను (తొలగింపునకు కారణాలతో సహా) ప్రతి బూత్ స్థాయి అధికారీ.. తమ తమ బ్లాక్ డెవలప్‌మెంట్/పంచాయతీల్లో నోటీస్ బోర్డుపై అతికించాలి.

4) జాబితాలో తమ పేర్లు లేనివారు ఆధార్ కార్డు ప్రతితో ఫిర్యాదు చేయవచ్చని బహిరంగ నోటీసుల్లో పేర్కొనాలి.

5) ముసాయిదా జాబితాలో లేనివారి పేర్లతో కూడిన సాఫ్ట్‌కాపీని రాష్ట్ర ఎన్నికల అధికారులకు సమర్పించాలి. ఈ మొత్తం జాబితాను బిహార్ సీఈవో వెబ్‌సైట్‌లో ఉంచాలి.

6) వెబ్‌సైట్ జాబితాలో పేర్లను ఎపిక్ (ఓటర్ గుర్తింపు కార్డు) నంబర్ ఆధారంగా వెతుక్కోగలిగేలా ఉండాలి.

**ఓడితే చెడ్డవి.. గెలిస్తే మంచివట!**

రాజకీయ పార్టీలు ఓడిపోయినప్పుడు ఈవీఎంలు చెడ్డవని తిడుతున్నాయని, గెలిచినప్పుడు మాత్రం మంచివే అంటున్నాయని.. తీవ్ర రాజకీయ వైరుధ్యాలున్న వాతావరణంలో తాము పనిచేయాల్సి వస్తోందని.. తాము తీసుకున్న ప్రతి నిర్ణయాన్నీ కోర్టుల్లో సవాల్ చేస్తున్నారని ఈసీ తరఫు న్యాయవాది రాకేశ్ ద్వివేదీ కోర్టుకు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ సహా కొన్ని నిర్ణయాలు తీసుకునే అధికారం రాజ్యాంగంలోని 324వ అధికరణం కింద తమకు (ఈసీ) ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించిన సుప్రీం**
**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని రక్షించిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో భారత ఎన్నికల సంఘం చేస్తున్న దారుణాన్ని తాము తీవ్రంగా ప్రశ్నించామని ఆయన గుర్తుచేశారు. తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాలను బహిర్గతం చేయాలని రాహుల్ డిమాండ్ చేస్తున్నారని.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం అవే ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. పార్లమెంటులో దీనిపై చర్చపెట్టాలంటూ రాహుల్ నేతృత్వంలో తాము అడుగుతుంటే.. స్పీకర్ వాయిదాలతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. కానీ, సుప్రీంకోర్టు సరైన తీర్పు ఇచ్చిందన్నారు. రాజ్యాంగబద్ధంగా స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎన్నికల కమిషన్ ప్రలోభాలకు గురైతే తీరని నష్టం జరుగుతుందని, ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ సమస్య కాదని, దేశంలోని ప్రతి పౌరుడూ ప్రశ్నించాల్సిన అంశమని పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికపై కసరత్తు

న్యూఢిల్లీ : దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సెప్టెంబర్ 9న ఓటింగ్ జరగనుండగా.. ఇందుకోసం అధికార పక్షం, విపక్షాలు తమ తమ అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. కాగా, త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెసేతర అభ్యర్థిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యమని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ వ్యతిరేక ఓట్లను తమవైపు మళ్లించుకోవచ్చనేది ప్లాన్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇంట్లో విందు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, ఫరూఖ్ అబ్దుల్లా, ప్రతిపక్ష నేతల సమావేశం కూడా జరిగింది. టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సహా 14 మంది సీనియర్ ప్రతిపక్ష నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికపై చర్చ జరిగినట్లు సమాచారం.విపక్షాల అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు మార్గరెట్ అల్వా నామినేషన్‌ను ప్రస్తావించగా.. గురువారం నాటి సమావేశానికి హాజరైన ఓ సీనియర్ ప్రతిపక్ష నేత మాట్లాడుతూ.. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జరిగిన పొరపాటును పునరావృతం చేయలేం అన్నారు. పార్లమెంటులో రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్.. కాంగ్రెస్ అభ్యర్థి అల్వాకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించిందని వ్యాఖ్యానించారు. ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం అభ్యర్థిని నిలబెట్టేందుకు టీఎంసీ విముఖత వ్యక్తం చేసిందని మరో నేత పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాత్రం మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఇండియా కూటమి సమిష్టి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాహుల్ గాంధీ నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో ఇండియా కూటమి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడాలని నేతలంతా అంగీకరించినట్లు సమాచారం. అయితే.. ఈ సమయంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఓడించడానికి ఎన్డీయే వద్ద తగినంతమంది ఎంపీలు ఉన్నారని వాదించారు. అయితే ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో సంఖ్యా బలంతో కాకుండా సైద్ధాంతిక ప్రాతిపదికన పోరాడవలసి ఉంటుంది.

## దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు

న్యూఢిల్లీ



భారత్‌ను హెచ్చరిస్తూ పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో స్పందించింది. కవ్వింపు చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేస్తూ దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని పాకిస్తాన్‌ను గురువారం భారత్ హెచ్చరించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఒక ప్రకటన విడుదలచేశారు. "భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ నేతలు తరచూ పూర్తి నిర్లక్ష్యపూరిత, యుద్ధోన్మాద, విద్వేషపూరిత వ్యాఖ్యానాలు చేస్తున్నారు. పాకిస్తాన్ తన గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత వ్యతిరేక వాణిని తరచూ వినిపిస్తోంది. మరోసారి ఏదైనా కవ్వింపు చర్యలతో దుస్సాహసానికి తెగిస్తే తీవ్రమైన పర్యావసా నాలను చవిచూడాల్సి వస్తుంది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన సత్తాను మీకు రుచి చూపించింది" అని జైశ్వాల్ అన్నారు. ఇటీవల అమెరికాలో పర్యటించినవేళ ట్రంప్ భేటీ సమయంలో భారత్‌నుద్దేశిస్తూ మునీర్ హెచ్చరిక వ్యాఖ్యలు చేయడం తెల్సిందే. " భారత్ కారణంగా పాకిస్తాన్ ఉనికి ప్రశ్నార్థకంగా మారితే అణుబాంబు ప్రయోగానికికైనా సిద్ధం. మా దేశం ఇబ్బందుల్లో పడితే సగం ప్రపంచాన్ని మాతోపాటు సమస్యల సుడిగుండంలోకి తీసుకెళ్తాం" అని వ్యాఖ్యానించారు. మునీర్ వ్యాఖ్యలపై ఆనాడే భారత్ ఘాటుగా బదులిచ్చింది. " అణు బెదిరింపులకు భయపడేది లేదు. పాతకాలంనాటి అణుబెదిరింపులు ఆపితే మంచిది. అణ్వాయుధాలు ప్రయోగిస్తామనడం పూర్తి బాధ్యతారాహిత్యం. సైన్యం కనుసన్నల్లో పాలన వెళగబెట్టే పాక్ లాంటి దేశం నుంచి ఇలాంటి అణుబెదిరింపులు రావడం అంతర్జాతీయ సమాజానికి అత్యంత ప్రమాదకరం" అని భారత్ ఆందోళన వ్యక్తంచేసింది.

## ఓటు చౌర్యంపై.. బిహార్ నుంచి రాహుల్ సమరం

న్యూఢిల్లీ

'ఓటు చౌర్యం'పై కేంద్ర ప్రభుత్వంతోపాటు.. భారత ఎన్నికల సంఘం(ఈసీఐ)కి వ్యతిరేకంగా గళమెత్తిన కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ.. ఈ నెల 17 నుంచి సమర శంఖం పూరించనున్నారు. బిహార్ నుంచి ఆయన 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా తమ యాత్ర కొనసాగుతుందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. "ఓటు చౌర్యం అనేది కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం కాదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, 'ఒక వ్యక్తి–ఒక ఓటు' సూత్రాన్ని కాపాడే నిర్ణయాత్మక సమరం మాది. ఈ సమరంతో ఓటు దొంగల ఓటమి జరగాలి. ప్రజలు విజయం సాధించాలి. రాజ్యాంగం విజయం సాధించాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. 17న ప్రారంభం కానున్న ఓటర్ అధికార్ యాత్ర.. సెప్టెంబరు 1న పట్నాలోని గాంధీ మైదానంలో జరిగే మహాసభతో ముగుస్తుంది. ఈ ఉద్యమాన్ని విస్తరించేందుకు కాంగ్రెస్ నేతలు గురువారం 'లోక్‌తంత్ర బచావో మషాల్ మార్చ్', ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 7 వరకు 'ఓట్ చోర్.. గద్దీ చోర్' సభలు.. సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 15 వరకు ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కాగా.. గతవారం రాహుల్ గాంధీ బెంగళూరులోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో లక్షకు పైగా ఓట్లు తారుమారయ్యాయంటూ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే..! ఇదే అంశంపై విపక్షాలు పార్లమెంట్‌ను అట్టుడికించాయి. మరోవైపు ఈ అంశంపై రాబర్ట్ వాద్రా తీవ్రంగా స్పందించారు. రాహుల్, ప్రియాంక దేశమంతా తిరిగి, ప్రజలకోసం కష్టపడుతున్నారని, ప్రజలు ఈ పోరాటాన్ని గుర్తించకపోతే.. బీజేపీ తప్పుడు మార్గాల్లో గెలుస్తూనే ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, రాహుల్ గాంధీ నైరాశ్యంలో ఉన్నారని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

**'ఓటు చౌర్యం' పదాన్ని వాడొద్దు: ఈసీఐ**

'ఓటు చౌర్యం' అనే పదాన్ని వాడొద్దంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) సూచించింది. "ఎవరైనా రెండుసార్లు ఓటు వేశారనడానికి ఆధారాలుంటే.. ప్రమాణపత్రంతో సమర్పించండి. అంతేకానీ, ఇలాంటి నీచ పదాన్ని వాడొద్దు" అని స్పష్టం చేసింది. 1951 నుంచి 'ఒక వ్యక్తి – ఒక ఓటు' చట్టం అమల్లో ఉందని గుర్తుచేసింది. కోట్ల మంది ఓటర్లను, లక్షల మంది ఎన్నికల సిబ్బందిని 'ఓటు దొంగలు' అని పిలవడం వారి గౌరవంపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించింది.

## ఉగ్రవాదంపై మానవత్వ పోరాటం

న్యూఢిల్లీ



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల పాశవిక దాడికి దీటైన జవాబుగా ఉగ్రస్థావరాలను నేలమట్టంచేస్తూ భారత్ సర్కార్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శ్లాఘించారు. రక్షణరంగంలో స్వావలంబన దిశలో దూసుకెళ్తున్న భారత్‌ను రాష్ట్రపతి మెచ్చుకున్నారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. కీలకాంశాలు ఆమె మాటల్లోనే..

**మానవీయ పోరాటానికి మచ్చుతునక**

సెలవుల్లో సరదాగా గడిపేందుకు పహల్గాంలోని లోయ ప్రాంతానికి వచ్చిన అమాయకుల ప్రాణాలను ఉగ్రవాదులు పొట్టన బెట్టుకోవడం అత్యంత అమానవీయం. దీనికి దీటైన జవాబిస్తూ సరిహద్దు వెంట, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో భారత త్రివిధదళాలు అత్యంత కచ్చిత త్వంతో, సాంకేతిక సామర్థ్యంతో ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశారు. ఉగ్రవాదంపై మానవత్వం చేసిన పోరాటానికి ఆపరేషన్ సిందూర్ ఒక ప్రబల నిదర్శనం. ఉగ్రవాదంపై అంతర్జాతీయ పోరులో ఆపరేషన్ సిందూర్ ఒక కీలక ఘట్టంగా నిలిచి పోతుంది. రక్షణరంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' విజయానికి ఆపరేషన్ సిందూర్ కొలమానం.

**అవినీతిని సహించలేని సుపరిపాలన**

ప్రజాస్వామ్య వృక్షానికి అవినీతి, వంచన ఫలాలు కాయొద్దని గాంధీ హెచ్చరించారు. ఆయన ఆదేశా లను శిరసావహిస్తూ దేశం నుంచి అవినీతిని కూకటి వేళ్లతో పెకలించాలి. అవినీతిని సహించలేని సుపరి పాలన కావాలి. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ వంటికి స్వదేశీ స్ఫూర్తిని కొనసాగిస్తున్నాయి. దేశీయ ఉత్ప త్తులను కొందాం, వినియోగిద్దాం అని సంకల్పం తీసుకుందాం.

**కశ్మీర్ రైలుతో పర్యాటకం, వాణిజ్యం పైపైకి**

కశ్మీర్ లోయలో చినాబ్ నదిపై నూతన రైలు వంతెన మన భారతీయ ఇంజనీరింగ్ అద్భుతం. అంజీఖడ్ తీగల వంతెన సైతం కీలకమైంది. చినాబ్ నది మీదుగా కశ్మీర్‌కు తొలిసారిగా నూతన రైళ్ల రాక పోకలు ఆరంభమై కశ్మీర్‌లో పర్యాటకం, వాణిజ్యం మరింత ఊపందుకుంటోంది. రైళ్లు అక్కడికి కొత్త ఆర్థిక అవకాశాలను మోసుకొస్తాయి. రైల్వే అనుసంధానంతో ఆ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి బాటలు పడుతున్నాయి.

# జగన్ రాజకీయ జీవితం పతనానికి పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు మరో ఉదాహరణ

## టీడీపీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్

కోట స్వర్ణసాగరం ఆగస్టు 14

కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికల ఫలితాలు విజయం ప్రజాస్వామ్య విజయమని ప్రజా విజయమని,వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవిత పతనానికి పులివెందల,ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు.గురువారం మధ్యాహ్నం

కోటలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో,షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో పులివెందుల,ఒంటిమిట్టలలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో కోట మండల టిడిపి శ్రేణులు బాణసంచా కాల్చి,అందరికీ స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ కడప జిల్లాలో గత 25 సంవత్సరాలుగా ఎన్నడు లేని విధంగా మొట్టమొదటి సారిగా సెలక్షన్ కల్చర్ ని పక్కన పెట్టి ఎలక్షన్ కల్చర్ ని తీసుకొని వచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ విజయానికి ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 90% నెరవేర్చి పేద ప్రజల గుండెల్లో నిలిచారని దాని ఫలితమే టిడిపి అఖండ మెజారిటీతో గెలుపొందటానికి కారణమన్నారు. హామీలలో చెప్పిన విధంగా పెన్షన్ పెంపు,తల్లికి వందనం,పేదల ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు,సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలతో అమలుతో పాటు ఆగస్టు 15 తారీకు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేయడమేనని అన్నారు.కూటమి ప్రభుత్వ విజయానికి ఆమోదం తెలుపుతూ కడప ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నా రు.ఈ కార్యక్రమంలో మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తూపిలి రాధా కృష్ణారెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కోకోలు మధు యాదవ్, కోట మండల ప్రధాన కా ర్యదర్శి తిరు మలశెట్టి కోటేశ్వరరావు, ఎంపీటీసీలు షేక్ షాంశుద్దీన్,దారా సురేష్,టీడీపీ నాయకులు సిద్దపరెడ్డి పోలమ్మ,షేక్ నౌషాద్ బాషా,నందం మో హన్, తల్లంశ్రీని వాసు లు,అక్బర్భాష,నాగభూ షణం, గురు నాథం,సోష ల్మీడియా'స్వీనర్ మధుబాబు,రూపేష్,మధు పాల్గొన్నారు.






# బాల్య వివాహం చట్టరీత్య నేరం

## ఎస్సై కృష్ణ పావని
## సీడీపీఓ ఆశ బేగం

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 14

ఐసిడిఎస్ వెలిగండ్ల ప్రాజెక్ట్ పరిధిలో,బాల్య వివాహాలు పై అవగాహన కార్యక్రమమును పోలీస్ శాఖ వారు సహకారంతో బాల్య వివాహముల నిషేధ చట్టం 2006 పోస్టర్ ను వెలిగండ్ల పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని మాట్లాడుతూ బాల్యవాహమును చేసిన వారికి మరియు చేసుకున్న వారికి చట్ట ప్రకారం శిక్ష అర్హులని వారికి రెండు సంవత్సరములు జైలు శిక్ష మరియు లేదా లక్ష రూపాయలు జరిమానా విధించవచ్చని తెలియజేసినారు.సిడిపిఓ ఆశా బేగం మాట్లాడుతూ బాల్యవాహాలు చేయడం వలన ఆడపిల్లల జీవితం మీద దారుణమైన ప్రభావం ఉంటుందని బాలికల మానసిక ఆరోగ్య పరిస్థితులు బీదరకంలోకి వెళ్ళటం శిశు మరణాలు మాతృ మరణాలు జరుగుతాయని,మీ పరిధిలో బాల్యవాహాలు జరిగినట్లయితే వెంటనే బాల్య వివాహ నిరోధక అధికారులకు తెలియపరచవలనని స్థానిక అంగన్వాడీ కార్యకర్తలకు మహిళా పోలీసులకు తెలియపరచవలన ను ఆపదలో ఉన్న బాలల తక్షణ సహాయం కొరకు 1098,డైల్ 100,181 టోల్ ఫ్రీ నెంబర్లకు ఒక్క ఫోన్ కాల్ చేయవలెనన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం సామ్యూల్ గెర్షోము పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







# ఇ.వెంకటాపురం ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ హేమలత



స్వర్ణసాగరం తవణంపల్లి ఆగస్టు-14

తవణంపల్లి మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎగువ తడకర ఈ. వెంకటాపురం పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి హేమలత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరు పట్టికను పరిశీలించడం జరిగింది. అలాగే 11 వ తారీకు నుంచి జరిగిన ఫార్మేట్ పరీక్ష అసెస్మెంట్ బుక్స్ ను తరగతి వారీగా పరిశీలించి పలు సలహాలు సూచనలు అందించారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కొరకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చాముండేశ్వరి మరియు సిఆర్పి చిట్టిబాబు పాల్గొన్నారు.

# నేదురుమల్లిని కలిసిన నాయకులు



స్వర్ణసాగరం-వెంకటగిరి

వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గురువారం వెంకటగిరిలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తమ సమస్యలను నేదురుమల్లి దృష్టికి తీసుకెళ్లారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన వికలాంగుల పింఛనులను కోతపెట్టనుందని వాపోయారు. ఇంకా పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వం చాటుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పింఛన్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఇక పార్టీ బలోపేతానికి పార్టీ అధిష్టానం సూచనలను పక్కాగా పాటిస్తూ పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావును సన్మానించిన టిడిపి నాయకులు



స్వర్ణ సాగరం(నాయుడుపేట) ఆగస్టు14..

నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ దేవస్థానం కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నానాబాల సుబ్బారావు ను గురువారం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్డులో గల నానబాల సుబ్బారావు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలసిన తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బిరదవాడ నారాయణ,నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లాం రవి,జిల్లా యువత అధికార ప్రతినిధి మిడతా సూరి బాబు,పట్టణ యువత నాయకులు సాయి రామ్ చౌదరి లు నానబాల సుబ్బారావు కు శాలవాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్గా నియమితులైన నానబాల సుబ్బారావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం




స్వర్ణసాగరం-వెంకటగిరి

వెంకటగిరి పట్టణం లోని విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయశేఖరం మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆగస్టు 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుదామని పిలుపునిచ్చారు. జాతీయ జెండాతో ఫొటో దిగి హర్ ఘర్ తిరంగా వెబ్సైట్లో పోస్టు చేసి అందరిలో జాతీయ భావాన్ని పెంపొందిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో,<< ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వెంకట సుబ్బయ్య, డాక్టర్ మాల్యాద్రి,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన

## ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు...

## బాలాయపల్లి ఎస్ఐ కె.గోపి



స్వర్ణసాగరం-వెంకటగిరి

ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బాలాయపల్లి ఎస్ఐ కె. గోపి అన్నారు. గురువారం బాలాయపల్లి మండలం వెంగమాంబపురం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో యాంటీ ర్యాగింగ్ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. గోపి మాట్లాడుతూ.... విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్ కు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్ లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. విద్యార్థుల మేలు కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. విద్యార్థినుల పట్ల గౌరవంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



# జి.వి.ఆర్.ఆర్ కళాశాల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

## 100 మీటర్ల జాతీయ పతాకం ప్రదర్శన

నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 14

జీవి ఆర్ఆర్ జూనియర్ కళాశాల మరియు జనహిత వాత్సల్య నిర్వహిస్తున్న భారతీయ విద్యా వికాస్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తిరంగా ర్యాలీ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీను కళాశాల అబ్జర్వర్ మరియు జనహిత వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దలు జీవి సాంబశివరావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏబీ రవికుమార్ వాత్సల్య జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ ర్యాలీ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై నక్కలగుంట,మీదుగా వనంతోపు సెంటర్, బి.వి. నగర రోడ్, కృష్ణ మందిరం మీదుగా కళాశాలకు చేరుకోవడం జరిగింది. ఈ ర్యాలీ లో విద్యార్థులు 100 మీటర్ల జాతీయ పతాకాన్ని ప్రదర్శించడం జరిగింది ర్యాలీలో దేశభక్తి గీతాలు, దేశభక్తి నినాదాలతో వీధులు మార్మోగేల ర్యాలీ ఎంతో ఉత్సాహంగా, స్వాతంత్ర%శీ% కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ర్యాలీని నిర్వహించడం జరిగింది. భారతీయ విద్యా వికాస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడుమల్లికార్జున రావు ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులు కూడా ఈ ర్యాలీ లో ఎంతో చక్కగా జై జై మాత భారత్ మాత, వందేమాతరం, అంటూ దేశభక్తి నినాదాలతో, త్రివర్ణ పతాకాలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ దోర్నాదుల వెంకటేశ్వర్లు , స్కూల్ ఉపాధ్యాయులు, మరియు కళాశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది....



## ఏజిపి గ్యాస్ పైప్ లైన్ లపై తవ్వకాలు నిషేధం.




స్వర్ణ సాగరం ఓజిలి ఆగస్టు 14:

ఓజిలి జాతీయ రహదారి కూడలి వద్ద ఉన్న ఏజిపి ప్రథం గ్యాస్ స్టేషన్ నుండి నాయుడుపేట, మేనకూరు ఇండస్ట్రియల్ ఏరియా, అత్తివరం, గూడూరు తదితర ప్రాంతాల్లో గ్యాస్ పైప్ లైన్లు ఉన్నాయని దీనిపై అవగాహన లేని వ్యక్తులు గ్యాస్ పైప్ లైన్ పై తవ్వకాలు చేపడుతున్నారు. దాని వల్ల గ్యాస్ లీక్ అయ్యి ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం జరిగే అవకాశము చాలా ఉంది. కావున పత్రికా ముఖంగా, ప్రజలంధరికి తెలియజేయడమేమనగా,గ్యాస్ పైపులైన్లపై జెసిబిలతో , డిగ్గర్లతో, ఇతర యంత్రాలతో తవ్వకాలు చేపట్టే ముందు ఏజిపి యాజమాన్యానికి ముందుగా సమాచారం తెలియజేయాలని పలుమార్లు హెచ్చరిస్తున్నప్పటికీ ఇటివల నాయుడుపేట, లోతువానిగుంట ప్రాంతంలో R&B ఆఫీసు ఎదురుగా డ్రైన్ కోసం ఎటువంటి ముందస్తు సమాచారం తెలియజేయకుండా గ్యాస్ పైప్ లైన్ పైతవ్వకాలు జరిపి ఆస్తినష్టం కలిగించిన విషయం పై ఏజిపి గ్యాస్ కంపెనీ యాజమాన్యం చర్యలు తీసుకోవడం జరిగింది. దయచేసి గ్యాస్ పైపులైన్ల కు దగ్గరగా తవ్వకాలు, మర్మతులు చేపట్ట దలచినవారు ఏజిపి యాజమాన్యం టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999 ,7200108123 కు ముందుగా సమాచారం అందించి ప్రమాదాల నియంత్రనకు అందరు సహకరించాలని పరిశ్రమ యాజమాన్యం కోరుతున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా




ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఆగస్టు 14

అభియాన్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శీపా రెడ్డి వంశీధర్ రెడ్డి ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం బీజేపీ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర కొత్తూరు జడ్పీ . . హై స్కూల్ నుండి మిట్టమీద వరకు జాతీయ జెండాల తో దాదాపు 250 మంది విద్యార్థులతో తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, హెడ్ మాస్టర్, పి ఈ టి మాస్టర్, ఉపాధ్యాయులు, దొంతాల. మహేష్, తువ్వర రాంబాబు, రమణ మరియు నాయకులతో కలసి తిరంగా యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. ప్రతి పౌరుడు భారత జాతి సమైక్యతను కాపాడుతూ భావి తరాలలో దేశ భక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురియ్యాలని, భారత జాతి సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

## సర్వజ్ఞతో నేదురుమల్లి భేటీ





స్వర్ణసాగరం-వెంకటగిరి

వెంకటగిరి రాజా కుటుంబీకులు మాజీ ఎస్ వి బి సి చైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణ యాజేంద్ర, సర్వజ్ఞ కుమార యాచేంద్రలతో వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గురువారం స్థానిక రాజా ప్యాలెస్ లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గంలో వైయస్సార్సీపి బలోపేతం దిశగా చేపట్టాల్సిన చర్యలు వంటి పలు అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేసినవినోద్ నాగమణి దంపతులు



వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఆగస్టు 14

వరదయ్యపాలెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారిపాకం లో విద్యార్థులు కు వినోద్ నాగమణి దంపతులు ఐడి కార్డులు పంపిణీ , వరదయ్య పాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారిపాకం నందు గురువారం ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఈసందర్భం గా ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సహాయం చేయడం మంచి పరినామం అని కొనియాడారు,ఈ సందర్భంగా వినోద్ నాగమణి దంపతులు కుమార్తె తనూజ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు విద్యార్థులు చిరు సత్కారం చేసి అభినందించారు ఉపాధ్యాయులు దుష్యంత రెడ్డి, వెంకటరమణ ,మీరయ్య ,మునెమ్మ, ఏడుకొండలు,వెంకటేశ్వర్లు ,కుమార్,శ్రీనివాసులు,మనోహర్ ,విద్యార్థులు పాల్గొనారు.

## తుంబకుప్పం మాజీ జమిందర్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బలరాముని వద కార్యక్రమం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 14



బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామంలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా గురువారం ఇలా వంతుడు, బలి రాముని వద కార్యక్రమం తుంబకుప్పం ఎస్టేట్ మాజీ జమిందార్ కీర్తిశేషులు శ్రీ బి.కే. నరసింహులు నాయనివారు మనవడు బంగారుపాలెం మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు బి.కే.గిరిబాబు శ్రీమతి బి.కే.త్రివేణి ముని మనవడు చిరంజీవి బి.కే.ప్రశాంత్ ముని మనవరాలు చిరంజీవి బి.కే.జ్ఞాన సుప్రియ ఉభయ దారులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు వీరి వెంట గ్రామ పెద్దలు గౌరవనీయులు తుంబకుప్పం మాజీ సర్పంచ్ శ్రీ అరుణామలై రెడ్డి,హేమచంద్ర రెడ్డి,తుంబకుప్పం కష్టర్ ఇంచార్జ్ , బంగారుపాలెం మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు కే.రమేష్,గుండ్లపల్లి కృష్ణ,మదన్ మోహన్,గ్రామస్తులు పాల్గొన్నారు మరియు ఆదివారం తుంబకుప్పం గ్రామంలో మహాభారతంలోని ఆఖరి ఘట్టం దుర్యోధన వద కార్యక్రమం జరుగుతుందని ఇందులో బి.కె.గిరి బాబు అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు,అందరూ వచ్చి తిలకించి జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము

## కలిమిలి రాంప్రసాద్ రెడ్డి ని పరామర్శించిన... నేదురుమల్లి



స్వర్ణసాగరం-వెంకటగిరి

వెంకటగిరి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి సతీమణి , డక్కిలి మండల జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి కలిమిలి రాజేశ్వరి గతవారం మరణించడం తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి కలిమిలి నీవాసంకి వెళ్లి రాజేశ్వరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కలిమిలి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. వారి వెంట ప్రముఖ వైసిపి నేత డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ మండల నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు ఉన్నారు.

## హర్గర్ తిరంగ్ యాత్ర నిర్వహించిన బొబ్బేపల్లి.




పొదలకూరు స్వర్ణ సాగరం ఆగస్టు14

సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు పొదలకూరు మండలంలోని శ్రామిక నగర్ నందు గురువారంహర్గర్ తిరంగా యాత్ర నిర్వహించిన బొబ్బేపల్లి సురేష్ నాయుడు మరియు ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు. చ79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించే హర్గర్ తిరంగ్ యాత్ర లో భాగంగా ప్రతి భారతీయుడు తమ ఇంటిపై జాతీయ జెండాని ఎగురవేయాలి . ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణమాన త్యాగాలు చేసి వారి యొక్క త్యాగాల ప్రతిఫలమే స్వాతంత్ర దినోత్సవం . నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటూ స్వాతంత్రంగా బతకగలిగేటువంటి స్థితిని మనకి ఆనాటి స్వాతంత్ర సమరయోధులు మన భారతీయులు మనకు కల్పించారు . కాబట్టి వారందరినీ కూడా నేడు మనం మనస్ఫూర్తిగా స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నేటి భావి భారత పౌరులు నడుచుకునే విధంగా ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే విధంగా ఈ యొక్క కార్యక్రమాలను వాడవాడల నిర్వహించి మనమందరం కూడా ఒకే తాటిపై ఒకే మాట భారత్ మాతాకీ జై అంటూ కులమత వర్గ భేదాలు లేకుండా ఐక్యంగా కలిసికట్టుగా నడుచుకునే విధంగా మలుచుకోవాలి . అదేవిధంగా భారతదేశ చరిత్ర ప్రపంచంలోనే ఒక ఉన్నత స్థానంలో నెలకొల్పే విధంగా మన మువ్వన్నెల మూడు రంగుల జెండా రెపరెపలాడించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం . భారత్మాతాకీజై ....చఈ కార్యక్రమంలో యనమల మధు, బండి మనోజ్ , కొమ్మల ప్రసాద్, పొట్లూరు సుబ్రహ్మణ్యం, బొమ్ము రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం అమలుపై పూతలపట్టులో రైతుల భారీ ట్రాక్టర్ ర్యాలీ

## ట్రాక్టర్ నడిపిన ర్యాలీని ప్రారంభించిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

ఐరాల ఆగస్టు 14 స్వర్ణ సాగరం

ఐరాల మండలం,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని సమ-ర్థవంతంగా అమలు చేసిన శుభసందర్భంగా పూతలపట్టు నియోజకవర్గ రైతులు భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన. పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ట్రాక్టర్ నడపి రైతుల కృతజ్ఞతల భారీ ర్యాలీని ప్రారంభించారు. బంగారు-పాళ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ నాయుడు మరియు ఐదు మండలాల అధ్యక్షుల సారధ్యంలో సాగిన ఈ ట్రాక్టర్ ర్యాలీ రంగంపేట క్రాస్ నుండి పూతలపట్టు మీదుగా ఆర్‌విఎస్ కళాశాల వరకు కొనసాగింది. ఇందులో పూతలపట్టు నియోజకవర్గంలోని రైతు సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ మొత్తం రైతులు అన్నదాత సుఖీభవ రైతు రాజ్యం జయహో,కూటమి ప్రభుత్వం జిందాబాద్" వంటి నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ.. రైతు కష్టం తెలిసిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ రైతు సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వ్యవసాయ రంగానికి బలమైన మద్దతు అందించే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి, వారి భారం తగ్గించడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని, భవిష్యత్తులో కూడా రైతు అభివృద్ధే ప్రభుత్వం కర్తవ్యం" అని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రైతుల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి పోతుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్టియూసీ రాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు, చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు మరియు నియోజకవర్గం నాయకులు, రైతులు పాల్గొన్నారు.





## నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



పూతలపట్టు స్వర్ణ సాగరం ఆగస్టు 14

నియోజకవర్గంలోని ఎన్ ఆర్ జి ఎస్ లో 2014-2019 సంవత్సరాల లో పెండింగ్ ఉన్న 2 కోట్ల 13 లక్షల పైచిలుకు బకాయిలను, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ బకాయిలను విడుదల చేసింది. గత ప్రభుత్వం ఎన్.ఆర్.జి.ఎస్ బిల్లులను విడుదల చేయకుండా పనిచేసిన వారిని ఇబ్బందులకు గురి చేశారు అని, ఆయన అన్నారు. అనంతరం సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు.అందులో భాగంగానే రేపటి నుంచి మహిళలకు ఏపీఎస్ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు నియోజకవర్గంలోని ఎంపీడీవోలు సంబంధిత అధికారులు మరియు పూతలపట్టు మండల టిడిపి అధ్యక్షుడు దొరబాబు, యువరాజు నాయుడు గంగారపు గోపి, ఐరాల మండల టిడిపి అధ్యక్షుడు గంగారపు హరిబాబు, ఎన్ ఆర్ జి ఎస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వి.కోటలో టీడీపీ నాయకుల సంబరాలు



వి కోట స్వర్ణ సాగరం ఆగస్టు 14

చిత్తూరు జిల్లా వి కోట మండలం పులివెందుల, ఒంటిమిట్టలో జరిగినటువంటి జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థులు గెలిచిన నేపథ్యంలో వి. కోటలోని ఎన్టీఆర్ కూడలి వద్ద తెలుగు దేశం నాయకులు, తెలుగు తమ్ముళ్లు,సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలోటీడీపీ మండల అధ్యక్షుడు రంగనాథ్ మాట్లాడుతూ ఈ విజయం ప్రజా తీర్పు అని చెప్పారు. ఇక ఆంధ్రప్రదేశ్ మొత్తం పసుపుమయం అవుతుందని చెప్పారు. వచ్చే 2028 ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు. పులివెందులలో మొదటిసారి విజయోత్సవ తెలుగుదేశం జెండా ఎగరడం ఎంతో ఆనందంగా ఉందని ప్రజలలో ఉత్సాహం నింపిందని అన్నారు.కార్యక్రమంలో రంగనాథ్, ధీరజ్, నాగభూషణం, తెలుగుదేశం నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోని తండాల అభివృద్ధి

## ఇందిరమ్మ పల్లె ప్రగతి యాత్ర

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్

స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 14

కాంగ్రెస్ హయాంలోనే గిరిజన తండాల అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, అన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్,ఆదేశాల మేరకు గురువారం డోర్నకల్ మండలం పాత దుబ్బ తండ, కొత్త దుబ్బ తండా గ్రామాలలో ఇందిరమ్మ పల్లె ప్రగతి యాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నరు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో ఒక్క డోర్నకల్ మండలంలోని 3500 రేషన్ కార్డులు అందించమని చెప్పారు. ప్రతి ఒక్క పేదవాడు కడుపునిండా అన్నం తినాలని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి, సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు లాలునాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్,అంగోత్ వెంకన్న,అనిల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బంగారుపాళ్యం ఇందిరమ్మ కాలనీ నందు సిసి రోడ్డు ప్రారంభం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 14

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మేజర్ పంచాయితీ ఇందిరమ్మ కాలనీకి నందు గురువారం జిల్లా పరిషత్ నిధులు 16 లక్షలరూపాయలతో సీసీ రోడ్డు ను జడ్పిటిసి సోమశేఖర్, బంగారుపాలెం సర్పంచ్ కృష్ణమూర్తి ఉమాదేవి, ఉప సర్పంచ్ కామరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాణిక్యం,పాలేరు విజయకుమార్, బోడబండ్ల రెడ్డెప్ప,శేషాపురం శ్రీకాంత్ గ్రామస్థులు పాల్గొన్నారు

## వి.కోటలో డ్రోన్ కెమెరాలతో నిఘా



వి కోట స్వర్ణ సాగరం ఆగస్టు 14

చిత్తూరు జిల్లా వి.కోట మండలం,మండల పరిధిలోబహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగేవారిపై వి.కోట సీఐ సోమశేఖర్ రెడ్డి మరియు పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసిన సందర్భంగా సి.ఐ సోము శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డ్రోన్ కెమెరాలను రంగంలోకి దించాము బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు అటువంటి వారిపైప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అట్లు పట్టుబడిన వారినీ పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి జరిమానా విధిస్తూ రిమాండ్ తరలిస్తామన్నారు. అదేవిధంగా అల్లరి మూకలు రోడ్లపై బైకులతో స్టంట్ లు చేస్తూ రేసింగ్ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు వాటిపై కూడా నిఘా ఉంటుందని హెచ్చరించారు. అట్లు పట్టుబడిన పిల్లలకు వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని తెలిపార.వి.కోట పరిసర ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని ఇకమీదట ప్రతిరోజు రాత్రి పగలు పోలీస్ వారి నిఘా ఉంటుందని సి.ఐ సోమశేఖర్ రెడ్డి మరి మరి హెచ్చరించారు.

## ప్రతి హిందువు మన హిందూ మతాన్ని కాపాడుకుందాం



– శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామి

పూతలపట్టు స్వర్ణ సాగరం ఆగస్టు 14

ప్రతి హిందువు మన హిందూ మతాన్ని కాపాడుకునేందుకు బాధ్యత వహించాలని. శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీస్వామి అన్నారు. హిందూ దేవాలయాల యువ చైతన్య పాదయాత్రలో భాగంగా భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామి గురువారం పూతలపట్టు మండలం చింతమాకుల పల్లె. పోలవరం. కొత్తూరు.వేనూతనపల్లి. కూటమివారిపల్లె లో దేవాలయాల్లో పూజలు చేసి హిందూ మతంపై ప్రజలకు బోధించాడు.హిందూ ధార్మిక దేవాలయాల విశిష్టత గురించి తెలిపారు. ఈ సందర్భంగా స్వామిజి మాట్లాడుతూ ప్రతి హిందూ కుటుంబం భగవద్గీత. రామాయణం.మహాభారతాన్ని గురించితెలుసుకుని ప్రతి ఆలయంలో భజనలు వేసి హిందూ సాంప్రదాయాన్ని పాటించాలన్నారు. పెద్దలు కూడా వారి పిల్లలకు మన సంస్కృతి మన సాంప్రదాయాల గురించి తెలియజేయాలన్నారు. మన హిందూ సాంప్రదాయాన్ని హిందూ నాగరికతను పిల్లలకుతెలియజేయాలన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ స్వతంత్రయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య .

ఐరాల ఆగస్ట్ 14 స్వర్ణ సాగరం



ఐరాల మండలం,79 వ స్వతంత్ర దినోత్సవానికి సంసిద్ధమైన ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎందరో మహనీయుల ,మహానుభావుల త్యాగాల పునాదులపై నిర్మితమైన ఈ ప్రజాస్వామ్య సాధనం మన దేశం . మువ్వన్నెల జెండా రెప రెపలాడుతుందంటే త్యాగధనుల ఫలితమే, యు-వకులు మత , ప్రాంతీయ భేదాలు లేకుండ మెలిగి దేశాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలి అన్ని శివయ్య మన్నవి చేశారు.

# ఎంపీటీసీ రాధారాణి నలుగు వేడుకలలో రామన్న



స్వర్ణసాగరం ప్రతినిధి రమేష్ దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి మండలం శ్రీపురం పంచాయతీ, వెంగమాంబపురం గ్రామానికి చెందిన కంభంపాటి దశయ్య,ధనమ్మ కుమార్తె వైస్సార్సీపీ,ఎంపీటీసీ నాయుకురాలు రాధారాణి నాలుగు వేడుకలకు వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి విచ్చేసి వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దక్కిలి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# నేడు మాంసం-చికెన్ అమ్మితే కఠినమైన చర్యలు..

## నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజులల్లా.

స్వర్ణ సాగరం నాయుడుపేట ఆగస్ట్ 14.



నేడు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నాయుడుపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో మాంసం దుకాణాలు,మాంసాహార హెూటళ్లకు,ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు నోటీసులు జారి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఫజ్జులుల్లా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని మాంసాహారం హెూటల్ మాంసం, చికెన్,దుకాణాదారులు అమ్మిన లేదా వంట చేసిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఈ యొక్క జీవోను కచ్చితంగా హెూటల్ యజమానదారులు,మాంసం దుకాణదారుల యజమా నులు కచ్చితంగా పాటించకపోతే చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు..

# పాఠశాలను పర్యటించిన ఎంఈఓ



నాగలాపురం -స్వర్ణ సాగరం,ఆగష్టు 14:

నాగలాపురం మండలం కారణి పంచాయతీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలో విద్యార్థులకు అందించే రాగి జావా నాణ్యతను,సమయానికి అందిస్తున్నారా లేదా అని పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి జనార్దన్ రాజు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజమ్మ,ఈశ్వర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# వంట సామాగ్రీలు చోరీ

నాగలాపురం -స్వర్ణ సాగరం,ఆగష్టు 14:



నాగలాపురం మండలం వెళ్ళూరు ప్రభుత్వ ప్రాథమిక కొన్నత పాఠశాలలో బుదవారం రాత్రి వంట గదిలోని వంట సామాగ్రీలు చోరీ జరిగినట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి మాట్లాడుతూ వంట గదిలో ఉన్న సిలిండర్,స్టవ్,బకెట్లు,పెద్ద డ్రమ్ములు, నగదు రు 500 లు,ఒక నెలకు సరిపడు ముడి సరుకులు ఎవరో గుర్తు తెలియని దుండగులు వంట గది తాళాలు పగల కొట్టి దోచుకెళ్ళినట్లు స్థానిక పోలీసు స్టేషన్లో మండల విద్యాశాఖ అధికారులు బాబయ్య,జనార్థనరాజు పిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తామని అన్నారు.

# సాయినాథునికి పూజలు 200 మంది భక్తులకు అన్నదానం



స్వర్ణ సాగరం ఓజిలి ఆగష్టు 14:

మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో మందిర

నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి సాయినాథుని మేల్కొల్పి కాకఢా హారతి తో పూజలను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబాకు అభిషేకాలు హారతులు ఇచ్చి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉభయ కర్తలుగా వ్యవహరించి 200 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతి తో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# అరాచకాన్ని తరిమికొట్టిన పులివెందుల

**- బీమాల భాస్కర్ ముదిరాజ్, సింగిల్ విండో ఛైర్మన్**

స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం గడచిన ఐదు దశాబ్దాలుగా పులివెందుల పరిసర ప్రాంతాల్లో ఆటవిక సంస్కృతిని నెలకొల్పి, భారత రాజ్యాంగాన్ని విస్మరించి, తన తాత రాజారెడ్డి సృష్టించిన ప్రత్యేక చట్టాల ఆధారంగా జగన్ రెడ్డి కొనసాగించిన అరాచక పాలనకు పులివెందుల ప్రజలు ఓటు అనే ఆయుధంతో చెక్ పెట్టారని తంగేళ్లపాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,033 ఓట్ల మెజారిటీతో, అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల తేడాతో విజయం సాధించటం, జగన్ ఇలాకాలో ప్రజాస్వామ్యానికి ఊపిరి పోసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనకు ప్రతిఫలంగా వచ్చిన ఈ ఘనవిజయం, పులివెందుల నియోజకవర్గంలో "రాజారెడ్డి రాజ్యాంగం" అంతానికి నాంది అని అన్నారు. గత ముప్పై ఏళ్లుగా పులివెందులలో ప్రత్యర్థులకు నామినేషన్ వేయనివ్వకుండా అడ్డుకోవడం, ఓటింగ్ జరిగితే ప్రజలను ఓటు వేయనివ్వకపోవడం అక్కడి వాస్తవమని, కానీ కూటమి ప్రభుత్వ పుణ్యమా అని ఇప్పుడు పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్లు, ఓటింగ్ జరగడం




భారత రాజ్యాంగం సాధించిన మహా విజయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం మరియు శివ పాల్గొన్నారు.

# రైతే..దేశానికి వెన్నుముక.

**అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం**

**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ఏపీ సీఎం చంద్రబాబు ధ్యేయం**

**మ్యాంగో బోర్డు ఏర్పాటు కోసం కృతనిశ్చయంతో పనిచేస్తున్నాం**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే భాను ప్రకాష్**

**నగరిలో విజయవంతమైన అన్నదాత సుఖీభవా ట్రాక్టర్ ర్యాలీ**

**ర్యాలీలో పాల్గొని , రైతన్నలకు దన్నుగా నిలిచిన ఎంపీ, ఎమ్మెల్యేలు**

నగరి (శ్రీ రంగరాజపురం) స్వర్ణసాగరం: ( ఆగస్టు 14)



రైతే దేశానికి వెన్నెముక అనీ.., ఈ నేపథ్యంలోనే అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ క్రమంలోనే అన్నదాత సుఖీభవా పథకానికి శ్రీకారం చుట్టి, పెట్టుబడి నిధి కింద ఏటా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతన్నలకు అందించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్నారని చెప్పారు. తొలివిడతగా ఇప్పటికే 7 వేల రూపాయలను అన్నదాతల ఖాతాల్లోకి జమ చేశారని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ దార్శినికతనకు నిదర్శనమన్నారు. న్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ... నగరి నియోజకవర్గం రైతన్నలు గురువారం నగరిలో నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై.., జై జవాన్ జై కిసాన్ అని నినాదాలు చేస్తూ.. ట్రాక్టర్ను నడుపుతూ ప్రారంభించారు.

అంతకుముందు నగరికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యే, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్లకు నగరి నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు ,కార్యకర్తలు,

రైతులు, మహిళా రైతులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి సుమారు రెండు కిలోమీటర్లు ర్యాలీలో పాల్గొని, రైతన్నలకు దన్నుగా నిలిచారు. వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని నిరూపించారు. తర్వాత నగిరి వ్యవసాయ మార్కెట్లో జరిగిన రైతు సంబర సభలో పాల్గొని, ప్రసంగించారు. రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. దేశానికి పట్టెడన్నం పెట్టే అన్నదాతను కాపాడుకోవాల్సిన బాధ్యత తమ అందరి పై ఉందన్నారు. ఆ దిశగానే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు సమన్వయంతో పనిచేసినప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. ఈసారి మామిడి పంట అధిక దిగుబడిని తాము ముందే గ్రహించి.., రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియజేశామన్నారు. దీనికి తక్షణం స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు.., ఆ దిశగా చర్యలు చేపట్టి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకున్నారని వివరించారు. ఇకపోతే చిత్తూరు పార్లమెంటులో మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయడం ద్వారానే మామిడి రైతుల సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపించినవారిమవుతామని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.., మ్యాంగో బోర్డు ఏర్పాటు కోసం కృతనిశ్చయముతో పనిచేస్తున్నామని ఉద్ఘాటించారు. నగరిలోని ఓం శక్తి ఆలయం, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా, మార్కెట్ యార్డ్ వరకు కొనసాగిన అన్నదాత సుఖీభవా ట్రాక్టర్ల ర్యాలీ జై జవాన్.. జై కిసాన్ నినాదాలతో హెూరెత్తింది.

### రెడీమేడ్ కుట్టు పరిశ్రమను సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యేలు...

సమావేశానంతరం నగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులోని రెడీ మేడ్ పరిశ్రమను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ సందర్శించారు. అక్కడ దర్జీలు కుట్టు మిషన్ల ద్వారా షర్టులను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదే సమయంలో ఎందరికో ఉపాధినిస్తున్న రెడీమేడ్ పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు.

### నగిరి ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ తో సమావేశమైన ఎంపీ, ఎమ్మెల్యేలు

నగరి నియోజకవర్గ పర్యటనలో భాగంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ నగరి ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్ తో సమావేశమయ్యారు.. నగరిలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో నగరి నియోజకవర్గం, నగిరి మండలం, తెరణి గ్రామానికి చెందిన దళితులు తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు విన్నవించగా తక్షణం స్పందించిన ప్రజా ప్రతినిధులు.., తెరణి గ్రామ దళితులకు ఇంటి స్థలాలను కేటాయించాలని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కి సూచించారు. ఎంపీ ఎమ్మెల్యేల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించిన జిల్లా కలెక్టర్.., బాధితులకు ఇంటి స్థలాలను మంజూరు చేసి, వారి సమస్యకు అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. ఇలాగే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.., ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజానీకానికి ఆటంకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదే సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు వరం

**బాదిత కుటుంబాలకు బాసటగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

నగిరి (శ్రీరంగరాజపురం): స్వర్ణ సాగరం ( ఆగస్టు 14)



ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు వరం లాంటిదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సుమారు నాలుగు లక్షల రూపాయలకు సంబంధించిన చెక్కులను గురువారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాల పాలిట కల్పవృక్షంగా పనిచేస్తుందని, కష్టాలలో ఉన్న వారికి వూపిరి నిలుస్తుందని తెలియజేశారు. చెక్కులను అందుకున్న బాధితులు కూటమి ప్రభుత్వానికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ కార్యక్రమం ట్రాక్టర్ ర్యాలీ లో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

పూతలపట్టు స్వర్ణ సాగరం ఆగస్టు 14



అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతులతో కలిసి పూతల పట్టు శాసనసభ్యులు మురళి మోహన్ ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రైతు ఖాతాలో 7000 రూపాయలు జమ అయిందని, అదేవిధంగా సంవత్సరంలో 20 వేల రూపాయలు జమ చేస్తారని చంద్రబాబు నాయుడు రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా తొలి సారిగా కేంద్ర ప్రభుత్వం అందించిన 5 వేల తో పాటు రాష్ట్ర ప్రభుత్వం 2000 జమ చేసి మొత్తం 7వేల రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా రైతులు వందల సంఖ్యలో ట్రాక్టర్ లు తెచ్చి ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని ట్రాక్టర్ ర్యాలీని విజయవంతం చేశారు.

# ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ప్రారంభం

## నాయుడుపేట డి.ఎస్.పి చెంచుబాబు



స్వర్ణ సాగర్ (నాయుడుపేట) ఆగస్టు 14.

తిరుపతి జిల్లా నాయుడుపేట ప్రభుత్వ బాలికల వసతి గృహం నందు బాలికలకు వ్యక్తిగత సంరక్షణపై నడుచుకోవాల్సిన విధానంపై మరియు ఆత్మ రక్షణ క్రమశిక్షణ ముఖ్యమని డీఎస్పీ చెంచు బాబు అవగాహన కల్పించారు. గురువారం నాయుడుపేటలోని స్థానిక సాంఘిక సంక్షేమ మహిళ వసతి గృహంలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులను వారం రోజులు పాటు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఆసక్తి ఉన్న విద్యార్థులకు తన సొంత ఖర్చుతో కొనసాగిస్తానని డి.ఎస్.పి చెంచు బాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి, ఎ ఎస్ డబ్ల్యూ ఓ లక్ష్మీరాజ్యం, వార్డెన్ లు, మాస్టర్ ప్రవీణ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో సిఐటియు నాయకులు ఆందోళన..!

### దుకాణాల నిర్మాణం మార్కింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సిబ్బందితో పర్యవేక్షించిన సిఐ బాబి...!



స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 14.

తిరుపతి జిల్లా నాయుడుపేటలోని అంబేద్కర్ భవనం ఎదురుగా పంచారా జాతుల కోసం షాపుల నిర్మాణం చేపట్టాలని అధికారులు సహనాలు చేశారు దీని నిరసిస్తూ మినీ ట్రక్కుల యాజమాన్యాలు సిఐటియు నాయకులు ఆందోళనకు దిగారు ఇక్కడ దుకాణాలు నిర్మిస్తే తమ వాహనాలు పెట్టుకోవడానికి ఇబ్బందులు వస్తాయని వారు తెలిపారు సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్ పసుల్లా పార్కింగ్ స్థలాలను ఖాళీ చేయించిన మార్కింగ్ వేశారు. అదే



సమయంలోదుకాణాల నిర్మాణం మార్కింగ్ సమయంలో ఎలాంటి సమస్యలుతలెత్తకుండాపోలీస్‌సిబ్బందితో సిఐ బాబి పర్యవేక్షించారు.

# సిఆర్ఎస్ క్వార్టర్స్ రోడ్లకు మహర్దశ

## తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

## తెలుగంగ పైప్ లైన్ ఏర్పాటుకు కృషి



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 14

రేణిగుంట సిఆర్ఎస్ కు తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఇక్కడ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. రేణిగుంట సి ఆర్ ఎస్ నందు గురువారం జరిగిన స్వచ్ఛత అభయాన్ ముగింపు కార్యక్రమంలో తుడా ఛైర్మెన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఆర్ ఎస్ ఆవరణలో సీడబ్ల్యూ ఎం దేవసహాయం, ఇతర ఉద్యోగులతో కలసి మొక్కలు నాటి పచ్చదనాన్ని ప్రోత్సహించారు. ముందుగా సి ఆర్ ఎస్ లోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ యూనియన్ కార్యాలయాలకు వెళ్లి బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఆర్ఎస్ ఉద్యోగులు, వివిధ రైల్వే ఉద్యోగ సంఘం నాయకులు దివాకర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. తనకు చిన్ననాటి నుంచి సిఆర్ఎస్ తో ప్రత్యేక అనుబంధం ఉందని తన తండ్రి ముత్యాల రెడ్డి సిఆర్ఎస్ ఉద్యోగి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు తాను తుడా ఛైర్మెన్ గా తన తండ్రి జ్ఞాపకార్థం సి ఆర్ ఎస్ ఆవరణలో మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం తనకు దక్కటం గౌరవంగా భావిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఆర్ఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ తమ నివాస క్వార్టర్స్ లో నూతన రోడ్లు వేయాలని అదేవిధంగా తెలుగు గంగ నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన తుడా చైర్మన్ మరో ఆరు నెలల్లో నూతన రోడ్లను నిర్మిస్తానని, తెలుగంగ పైప్ లైన్ కోసం కమిషనర్ తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీడీఎంఎస్ హిమజ బాయ్, ఏ పిడ్బ్యూఓ శ్రీనివాసరావు, డిప్యూటి సీఎం ఈ రమేష్, ఏ డీ ఈ రాజా రాజమోహన్, ఉద్యోగ సంఘం నాయకులు బాబు, సదాశివరెడ్డి, ముని కుమార్, శశిధర్, మునయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు




కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 14

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 17వ మహాసభలు ఆగస్టు 12 మరియు 13 తేదీలలో కనిగిరి వైయస్సార్ రోడ్డు లోని టీచర్స్ అకాడమీ నందు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ర్యాలీ క్లబ్ రోడ్డు నందు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మహాసభలకు వివిధ రూపాల్లో సహకరించి విజయవంతం చేసినటువంటి సంఘం శ్రేయోభిలాషులకు దాతలకు మిత్రులందరికీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు కరువు ప్రాంతం వలసల ప్రాంతమైనటువంటి కనిగిరిలో ఆదరించినటువంటి ప్రతి ఒక్కరికి మహాసభ ర్యాలీ బహిరంగ సభ ప్రతినిధుల సభ లో జయ ప్రధానికి కష్టపడి పనిచేసినటువంటి వాలంటీర్లకు మీడియా మిత్రులకు సహాయ సహకారాలు అందించినటువంటి అందరికీ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# అందరికీ 79 స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.!

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 14.



తిరుపతి జిల్లా నాయుడుపేట ప్రజలం దరికీ ముందుగా 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి తన ఇంటి వద్ద జండా ఎగరవేసి అందరికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా ర్యాలీ చేయాలనిపిలుపునిచ్చారు ఈ తరంగా ర్యాలీలో విద్యార్థులు నాయకులు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# 50 బసివి రెడ్డిపల్లి గ్రామాన్ని.. సందర్శించిన వి ఎం రాహూల్



శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (ఆగస్టు 14 )

పెనుమూరు మండలంలో నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ గారి ఆదేశాలు మేరకు జరిగిన రైతు సంబరాలు కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కుమారుడు నియం రాహుల్ హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం తిరుగు ప్రయాణంలో ఎస్ఆర్ పురం మండలం చిన్న తయూరు పంచాయతీ, 50 బసివి రెడ్డిపల్లి గ్రామాన్ని, అక్కడ ఉన్న మౌలిక వసతులను గ్రామస్తులతో పాటు, టిడిపి యువ నేతలు కలిసి వివరాలు సేకరించారు. అక్కడ ఉన్న సమస్యలను అడిగి వెంటనే సమస్యలను నెరవేర్చాలని తన సిబ్బందికి తెలియచేశారు. వి ఎం. రాహుల్ని కలిసిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ పూజేరి నాగరాజు,గ్రామ కమిటీ కార్యదర్శి చిరంజీవి, బి దొరస్వామి,ఖాదర్ బాషా,మధు తదితరులు, పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేసిన ఎం.ఎల్.ఎ మురళీమోహన్



ఐరాల, ఆగస్టు 14: స్వర్ణ సాగరం

ఐరాల మండలం, దివిటివారిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరిగన్నగారి రాజగోపాల్ కుమార్తె కృష్ణవేణి వివాహ మహోత్సవానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గురువారం రాత్రి చిత్తూరు ఇరువారంలో గల బాలాత్రిపురసుందరి కళ్యాణ మండపంలో జరిగిన కృష్ణవేణి మరియు శివయ్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే మురళీమోహన్ నిండు మనస్సుతో అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు మరియు పూతలపట్టు నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ భూతాన్ని అరికట్టే లక్ష్యంగా డీఎస్పీ శ్రీనివాసరావు

## విద్యార్థులకు అవగాహనపరిచిన సీఐ ఎస్ జయచంద్ర,



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 14

అన్నమాచార్య కాలేజీ విద్యార్థులనుద్దేశించి డ్రగ్స్ సైబర్ నేరాల నుండి దూరంగా రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు కోరారు. రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలు ప్రమాదకరమని తెలిపారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నంబర్లు, ఓటీపీలు ఎవరితోనూ షేర్ చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్ జయచంద్ర,పాల్గొన్నారు.

# ఐడియల్ నందు ఇండిపెండెన్స్ డే స్పెషల్ ఆఫర్...

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 14



కనిగిరి ఐడియల్ కంప్యూటర్స్ నందు ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఏ కోర్సులో జాయిన్ అయినా మరొక కోర్స్ అదనంగా నేర్పించబడును. శిక్షణ కాలం రెండు నెలలు ఉంటుందని శిక్షణానంతరం గవర్నమెంట్ సర్టిఫికెట్ ఇస్తామని డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.ఈ శిక్షణ అన్ని రకాల ఉద్యోగాలు సాధించడానికి ఉపయోగపడుతుంది. పూర్తి వివరాలకై 9441126340. సంప్రదించాలని ఆయన కోరారు.

## వార్-2 థియేటర్స్ దగ్గర ఫ్యాన్స్ సంబరాలు



స్వర్ణసాగరం-వెంకటగిరి

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ వార్2 కియారా అద్వానీ హీరోయిన్గా నటించింది. అయాన్ ముఖర్జీ తెరెకెక్కించాడు. ఇవాళ (ఆగస్టు 14న) వరల్డ్ వైడ్ గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది ఈ సందర్భంగా వెంకటగిరి పట్టణం భ్రమరాంబ థియేటర్ వద్ద వెంకటగిరి నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు నింగికి ఎగిరే టపాసులు పేర్చి జై ఎన్టీఆర్ జై ఎన్టీఆర్ అంటూ నినాదాలతో ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారుసందర్భంగా గౌష్ బాషా మాట్లాడుతూ వార్ 2' సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చారు. ఇది ఆయనకు హిందీ డెబ్యూ కావడంతో మొదటి నుంచే అందరిలో ఆసక్తి నెలకొంది. హృతిక్ రోషన్ లాంటి సూపర్ స్టార్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడంతో, బాక్సాఫీస్ ను షేక్ చేస్తుందని తెలియజేశారు ఆయన చూపిన సేవా మార్గంలోనే మేము అందరం నడుస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో సుబ్బు యాదవ్, , సత్తలగిరి, వెంకీ ,కిరణ్, భాను, వెంకట సాయి, మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు

## అందరికీ 79 స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు!

### ఎస్ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసారం గోపాల్

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 14.



తిరుపతి జిల్లా నాయుడుపేట ప్రజలందరికీ ముందుగా 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసారం గోపాల్ తన ఇంటి వద్ద జండా ఎగరవేసి అందరికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా ర్యాలీ చేయాలనిపిలుపునిచ్చారు ఈ తరంగా ర్యాలీలో విద్యార్థులు నాయకులు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## కనిగిరిలో నేడు ఆ షాపులు బంద్

### కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 14



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కనిగిరి పట్టణంలో జంతువు వద మాంసం విక్రయాలు నిలిపివేయాలని కనిగిరి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి గురువారం ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలో చేపలు మటన్ చికెన్ అమ్మే దుకాణా దారులు మూసివేయాలని నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా విక్రయాలు జరిగితే వారిపై ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.



కోవూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 14: కొడవలూరు మండలంలోని నార్తురాజుపాళెంలో వెలసిఉన్న మహాలక్ష్మమ్మ తిరునాళ్ల ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఆలయపునర్నిర్మాణం జరిగి దశాబ్దం కావడంతో అత్యంత వేడుకగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం ప్రత్యేకంగా అమ్మవారి ఆలయాన్ని విశేషపూలతో సుందరంగా అలంకరించారు. పోలేరమ్మతల్లి, పోతురాజు, మహాలక్ష్మమ్మలకు ప్రత్యేకంగా అలంకరణ చేశారు. హెూమాలు నిర్వహించారు. ఉభయకర్తలుగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీఈఎమ్ఎల్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, పోలంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పోలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, పోలంరెడ్డి వెంకటరామిరెడ్డి, కుటుంబసభ్యులు వ్యవహరించారు. పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ భక్తుల కొంగుబంగారం నార్తురాజుపాళెం మహాలక్ష్మమ్మతల్లి అన్నారు. ప్రతీ సంవత్సరం అత్యంత వేడుకగా ఈ తిరునాళ్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# ఎన్నికల సమయంలోనే కాద ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడమే ఆ ఎమ్మెల్యేనే సాటి







### ఉదయం పర్యటన మొదలుపెట్టి, రాత్రి 12:30 వరకు ప్రజలతో గడపడమే ఆ ఎమ్మెల్యేకు ఆనందం

ఐరాల ఆగస్టు 14 స్వర్ణ సాగరం

ఐరాల మండలం ఎన్నికల సమయం వచ్చినప్పుడే కాదు ప్రజలకు అవసరం ఉన్నప్పుడల్లా, ఆనందంలో ఉన్నా, కష్టంలో ఉన్నా, పండుగలో ఉన్న ఎక్కడ ప్రజలు ఉంటే అక్కడే కనిపించే వ్యక్తిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ కి సాటి రారు. పూతలపట్టు నియోజకవర్గంలో ఉదయం పర్యటనలు ప్రారంభించి రాత్రి 12:30 వరకు ప్రజలతో కలసి గడిపే ఈ నేత, ప్రజల పిలుపు వచ్చిన ప్రతి చోట హాజరవడం తన బాధ్యతగా భావిస్తారు. బుధవారం రాత్రి ఐరాల మండలం, మద్దిపాట్లపల్లె గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. గ్రామంలో చేపట్టిన మహాభారతం పర్వంలో భాగంగా కీచక వధ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మురళీమోహన్ గ్రామస్తులతో కలిసి కీచక వధ ప్రదర్శనను వీక్షించారు. అనంతరం కళాకారుల ప్రతిభను, గ్రామస్థుల సహకారాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిపాట్లపల్లె గ్రామస్తులు చూపిన ఐక్యత, సంస్కృతి పట్ల ప్రేమ మన సమాజానికి గర్వకారణమని, ఈ జ్ఞానం, ఈ విలువలను మన పిల్లలకు అందించాలని, ధర్మం గెలవాలి, అన్యాయం మట్టుపడాలి ః ఇదే మహాభారతం చెప్పిన సత్యం, ఇదే మనం పాటించాల్సిన మార్గం అని మురళీమోహన్ గ్రామ ప్రజలకు సూచించారు. మహాభారతం కేవలం యుద్ధ కథ కాదు, అది ధర్మం, న్యాయం కోసం చేసిన పోరాటం అని చెప్పారు. కీచకుడు శక్తిని దుర్వినియోగం చేసి బలహీనులను వేధించాడు. కానీ పాండవులు సహనం పాటించి, సరైన సమయంలో అతడికి శిక్ష విధించారు. మన జీవితాల్లో కూడా ఇదే పాఠం వర్తిస్తుంది. ఎంత శక్తి ఉన్నా, అది ధర్మానికి, ప్రజల సేవకే ఉపయోగపడాలి. ఎవరైనా అన్యాయం చేస్తే, ప్రజలతో కలిసి ఆ అన్యాయాన్ని అరికట్టాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల సింగల్ విండో ఛైర్మన్ శేషాద్రి నాయుడు, ఆర్. మోనీష్, ఎం.రవి, ఆర్.శ్రీధర్, ఏ.హేమచంద్ర నాయుడు, ఎం.రమాకాంత్ మరియు మహాభారత యజ్ఞ ధర్మకర్తల మండలి కమిటీ సభ్యులు, మద్దిపాట్లపల్లె యువజన సేవా సంఘం, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# అధిక వేగంతో వాహనం నడిపిన యువకులు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు.

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 14

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించే లక్ష్యంగా కనిగిరి పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కనిగిరి టౌన్ పరిధిలో అధిక వేగం (ఓవర్స్పీడ్)పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ డ్రైవ్లో భాగంగా, నిబంధనలకు విరుద్ధంగా అధిక వేగంతో వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేశారు.అనంతరం, గుర్తించబడిన వాహన డ్రైవర్లను మరియు వారి తల్లిదండ్రులను కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సెలింగ్లో,అధిక వేగం వల్ల కలిగే ప్రమాదాలు, వాటి పర్యవసానాలు మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.వాహనాలు నడిపేటప్పుడు నిర్ణీత వేగ పరిమితిని పాటించడం వల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునని, తమ పిల్లలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తున్నారా, లేదా అని తల్లిదండ్రులు పర్యవేక్షించాలని, వారికి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా తోడ్పడిన వారవుతారన్నారు. ఈ డ్రైవ్ లో కనిగిరి సీఐ ఖాజావలీ, సర్కిల్ ఎస్సైలు మాధవరావు, శ్రీరామ్, కోటయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# అప్రజా స్వామిక విజయంపై ఇంత రాద్ధాంతం అవసరమా

### వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ కటికల వెంకట రత్నం

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 14

అప్రజాస్వామికంగా ప్రజలు ఎవరిని ఓటు హక్కు వినియోగించుకోకుండా నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్లను తీసుకుని వచ్చి దొంగ ఓట్లు వేసుకొని పులివెందులలో గెలిచామనడం హేయమని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్యం ఖూనీ జరుగుతున్న ఎన్నికల



కమిషన్ రాష్ట్ర పోలీస్ యంత్రాంగం చూస్తూ ఉండిపోతున్నాయని అన్నారు మొన్న జరిగిన పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలు పోలీసులను తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కాళ్లు పట్టుకొని వేడుకోవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా హక్కుల పరిరక్షణ ఎటువైపు దారితీస్తుందన్న సందేహం వ్యక్తం అవుతుందని రాష్ట్ర యస్ సి సెల్ కటికల వెంకటరత్నం అన్నారు ఇకనైనా టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయకుండ ప్రజలకు మేలు చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు పులివెందుల ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో లో అప్రజాస్వామిక విజయాన్ని ప్రజలవరు స్వాగతించడం లేదని ఆయన తెలిపారు పులివెందుల ఒంటిమిట్టలో ఎన్నికలను రద్దుచేసి కేంద్ర బలగాలతో ఎన్నిక నిర్వహించాలని ఆయన కోరారు

# హీరోయిన్ నన్ను కారుతో ఢీ కొట్టింది.. ఇండస్ట్రీ వల్ల పోగొట్టుకుందే ఎక్కువ



సీరియల్ నటిగా కెరీర్ మొదలుపెట్టిన సౌమ్యరావు జబర్దస్త్ షోతో యాంకర్‌గా మారింది. కన్నడ నటి అయినప్పటికీ కష్టపడి తెలుగు నేర్చుకోవడమేకాకుండా తెలుగులో ఓ పాట కూడా పాడి అందరినీ ఆశ్చర్యపరిచింది. సౌమ్య జీవితంలో ఏదైనా వెలితి ఉందంటే అది తల్లిని కోల్పోవడమే! బ్రెయిన్ క్యాన్సర్‌తో సౌమ్య తల్లి మరణించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సౌమ్య రావు తన జర్నీ గురించి మాట్లాడింది. 'నేను చాలా పేదరికం అనుభవించాను. ఓ రోజు అర్ధరాత్రి అమ్మ, నేను, సోదరుడు.. ముగ్గురం బస్టాప్‌లో పడుకున్నాం. రెండురోజులదాకా నేను అన్నం తినలేదు. తిరుపతి వెళ్లినప్పుడు దైవదర్శనం కంటే కూడా నాకు తిండి ఎప్పుడు పెడతారా? అని ఎదురుచూసేదాన్ని. అంతటి దీనస్థితిలో బతికా.. ఈ బుల్లితెర ఇండస్ట్రీలో నెగ్గాలంటే టాలెంట్ ఉంటే సరిపోదు, లక్ ఉండాలి. కొందరికి అదృష్టం కలిసొచ్చి, మరికొందరు ఏవో జిమ్మిక్కులు చేసి ఇండస్ట్రీలోకి వచ్చారు. ఇంకా అలా వస్తూనే ఉంటారు. ఉదయభాను అన్నట్లు ఇక్కడ పెద్ద సిండికేటు ఉంది. దానివల్ల నేను కూడా ఎఫెక్ట్ అయ్యాను. నేను ఓ సీరియల్ చేశాను. అందులోని హీరోహీరోయిన్లకు మధ్య ఏదో వ్యవహారం నడుస్తోంది. షూటింగ్ ప్యాకప్ చెప్పాక హీరో వచ్చి నాతో ఏదో చెప్తూ ఉంటే.. ఆ హీరోయిన్ కారును రివర్స్ గేర్‌లో తీసుకొచ్చి నన్ను ఢీ కొట్టింది. అదొక భయంకరమైన అనుభవం. ఇండస్ట్రీ నాకు ఇచ్చినదానికన్నా నేను పోగొట్టుకుందే ఎక్కువ. ఒకసారి ఓ పెద్ద హీరోను ఇంటర్వ్యూ చేయాల్సి ఉంది. త్వరగా వెళ్లాలని కారును స్పీడ్‌గా పోనిచ్చాను. అప్పుడు యాక్సిడెంట్ జరిగి కాలుకు దెబ్బ బలంగా తగిలి చాలా రక్తం పోయింది. ఇలా చాలా కష్టాలు చూశాను' అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ఓసారి విమానంలో ?ప్రయాణిస్తున్నప్పుడు ఓ పెద్ద హీరో కలిసి.. తనతో మాట్లాడాలని ఫోన్ నెంబర్ కూడా తీసుకున్నాడంది. అయితే ఆ హీరో ఎవరన్నది మాత్రం చెప్పలేదు. తనకున్న ఏకైక వెలితి అమ్మ అని.. ఇంకొన్నాళ్లు తనుంటే బాగుండేదని అభిప్రాయపడింది.



# మహేష్-రాజమౌళి సినిమాలో సరికొత్త టెక్నాలజీ.?

దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ – రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. గ్లోబ్ ట్రాటర్‌ని పరిచయం చేయబోతున్నట్లు తెలిపింది. అయితే ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఒక సాలిడ్ వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాలో రాజమౌళి బ్లూ–స్క్రీన్ టెక్నాలజీని ఉపయోగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొదట ఈ సినిమా షూటింగ్‌ను కెన్యాలోని నేషనల్ పార్క్‌లలో చేయాలని చిత్రబృందం ప్లాన్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇందుకోసం రాజమౌళి కూడా అక్కడి లోకేషన్‌లను జల్లెడ పట్టి వచ్చాడు. అయితే ప్రస్తుతం కెన్యాలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ ప్లాన్ మారినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, రాజమౌళి కెన్యాకు బదులుగా టాంజానియాలోని సెరెంగెటి అడవుల్లో షూటింగ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు ఈ చిత్రంలో బ్లూ–స్క్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఆఫ్రికా అడవులను గ్రాఫిక్స్ ద్వారా రూపొందించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ రెండు విషయాలపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# కండలు తిరిగిన మగాడిలా.. మృణాల్‌కు బిపాసా కౌంటర్

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కొంతకాలంగా తరచూ వార్తల్లో నిలుస్తోంది. మొన్నటివరకు హీరో ధనుష్‌తో డేటింగ్ రూమర్స్‌తో వార్తల్లో నిలిచిన ఆమె ఇటీవలే దానికి ఫుల్‌స్టాప్ పెట్టింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడు మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది. ఇకపోతే హీరోయిన్ బిపాసా బసు గురించి ఆమె గతంలో మాట్లాడిన వీడియో ఒకటి ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. నేను బిపాసా కంటే అందంగా ఉంటాను. ఆమె కండలు తిరిగిన దేహంతో మగాడిలా కనిపిస్తుంది. ఆమెతో పోలిస్తే నేను చాలా బెటర్ అని కామెంట్స్ చేసింది. ఆ వీడియోపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తరుణంలో బిపాసా బసు.. మృణాల్‌కు కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పేరును ప్రస్తావించకుండా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. బలమైన మహిళలు ఎల్లప్పుడూ ఒకరి ఉన్నతి కోసం మరొకరు పాటుపడతారు. అందమైన స్త్రీలకు ఆ మజిల్స్ అవసరం. ఎందుకంటే.. మహిళలెప్పుడూ బలంగా, ధృడంగా ఉండాలి. అప్పుడే మనం శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండగలం. స్త్రీలు స్ట్రాంగ్‌గా కనిపించకూడదన్న పాతకాలపు ఆలోచనలను బద్ధలు కొట్టండి అని బిపాసా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చింది.






# తేజ సజ్జా మిరాయి సినిమాకు సూపర్ క్రేజ్.. హిందీలో రిలీజ్ చేస్తుందెవరో తెలుసా..?

హనుమాన్ ఫేం తేజ సజ్జా సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో రాబోతున్నాడని తెలిసిందే. ఈ పాన్ ఇండియా అడ్వెంచరస్ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్న నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీతోపాటు పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. కాగా ఈ మూవీకి సంబంధించి మేకర్స్ ఆసక్తికర అప్‌డేట్ అందించారు. మిరాయిని హిందీలో ఎవరు విడుదల చేస్తున్నారో తెలుసా..? పాపులర్ బీటౌన్ ప్రొడక్షన్ హౌజ్ కరణ్ జోహార్ కంపెనీ ధర్మ ప్రొడక్షన్స్ హిందీలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సినిమాపై క్రేజ్ మరింత పెరగడమే కాదు.. థియేటర్ల సంఖ్య కూడా భారీగానే పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్టు తెలిసిపోతుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ జెట్ స్పీడ్‌లో ప్రమోషన్స్ కొనసాగిస్తున్నారు. ప్రత్యేకంగా ఉత్తరాదిన ప్రమోషన్స్ జోరుగా కొనసాగుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.